కవిరాజ్ ఎన్. ఎన్. సేన్‌వారి
సిద్ధమకరధ్వజ
శరీరములోని అశక్తతను అణగద్రొక్కి మొదడుకు, అవయవములకు ఉత్తేజాన్ని కలిగించును.
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ, ప్రైవేట్ లిమిటెడ్.
18/1, & 19, లోయర్ చిత్పూర్ రోడ్డు, కలకత్తా - 1.

Regd. No. M 1118

సంపుటం 46 సంచిక 176

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

బుధవారం 23-9-1959

THE ANDHRA PATRIKA - MADRAS

6 పుటలు 7 నయాపైసలు

RESEARCH CHEMICAL LABORATORIES MADRAS & BANGALORE
ఐరిస్ సిరాలు ఫౌన్‌టెన్ కలములకు చాల మంచివి.
రిసర్చి కెమికల్ లేబరేటరీస్, మద్రాసు-4, బెంగుళూరు-3.

గోదావరివరద బీభత్సంవల్ల 175 వేలఎకరాలలోపంటసర్వనాశనం

పశ్చిమగోదావరికి 2 కోట్లు, తూర్పు గోదావరికి కోటీ నష్టం

పబ్లిక్ వర్క్స్ మంత్రి వివరణ

హైదరాబాదు, సెప్టెంబరు 22: గోదావరి వరదవల్ల తూర్పుగోదావరిలో 50 వేల ఎకరాలలోను, పశ్చిమ గోదావరిలో 1 లక్షా 25 వేల ఎకరాలలోను పంటలు పూర్తిగా నష్టమైనట్లు పబ్లిక్ వర్క్స్‌మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు నేడుపత్రికావిలేఖరులతో మాట్లాడుతూ వెల్లడిచేశారు.

శ్రీ నరసింగరావు వరద ప్రాంతాలలో పర్యటించి విస్నాసే రాజధానికి తిరిగివచ్చారు. ఇవ్వాళ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తాను చెపుతున్న ఈ లెక్క ఇంకా సరిగాదనీ ఉజ్జాయింపు చెప్పానని అన్నారు.

నరగురూపంలో ఈ వరద్దాన్ని లెక్కవేస్తే తూర్పుగోదావరి జిల్లాలో కోటి పశ్చిమ గోదావరిజిల్లాలో రెండుకోట్ల రూపాయలు నష్టం అయివుంటుందనీ శ్రీ నరసింగరావు అన్నారు.

పశ్చిమ గోదావరిలో రెండువందల గ్రామాలకు వరద దెబ్బ తగిలిందని చెప్పారు.

ఈ పర్యటనలో మంత్రితోపాటు ప్రత్యేక ప్రధాన ఇంజినీరు శ్రీ యల్. వెంకటకృష్ణయ్యర్, రెవిన్యూ పర్యుక్షు శ్రీ యం. వి. రాజావున్నారు.

గోదావరి గండ్లను గూర్చి మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లాలో కోరంగిదగ్గర పడ్డ గండి 6 ఫర్లాంగులని విని వున్నదనీ కోరుమిల్లిగండి 400 అడుగులు పొడుగున వున్నదనీ మంత్రి చెప్పారు. ఇవిగాక వరద పొడుగునా చాలాచోట్లగట్లు ఊడిపడటం చిల్లరగండ్లు పడినట్లగూడా మంత్రి తెలియజేశారు.

గోదావరిమధ్య డెల్టాలో దాదాపు 20 లంకలు మునిగిపోయాయనీ రాజోలు తాలూకాలో 20 గ్రామాలు దెబ్బతిని పోయినాయనీ ఈ ప్రాంతముల నుండి వచ్చే నివ్వాసులకు ద్రాక్షారామం మండపేట, రామచంద్రపురం, కోటిపల్లి వద్ద శిబిరాలు ఏర్పాటుచేయించామని శ్రీ నరసింగరావు చెప్పారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో నరసపురం సిద్ధాంతం, దొడ్డిపట్ల మొదలైన చోటగట్లు అండజారిపోయింది.

ఈ వరదలవల్ల ఖమ్మంజిల్లాలో బూర్గంపాడు దగ్గర చాలానష్టం జరిగిపోయింది.

వరద ఇంతఘనంగా వచ్చినా జననష్టంమాత్రం జరుగలేదు.

ధవళేశ్వరం వద్ద వరదనీళ్లు తొక్కుతున్న గోదావరి.

నేడే మంత్రివర్గం చర్చ

ఇప్పటికీ గట్లుమీదే కాపురాలు: డెల్టాలో విషాద దృశ్యాలు

[ఆంధ్రపత్రిక ప్రత్యేక విలేఖరి]

రాజమండ్రి, సెప్టెంబర్ 22: గోదావరివరద పరిస్థితిగురించి ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం రేపు చర్చించబోతున్నది. వరదప్రాంతాలలో స్వయంగా పర్యటించి ఘోరకలి కళ్ళారా కాంచిన విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావుగారు ఆ సమావేశంలో స్థితిగతులను మంత్రివర్గానికి నివేదించనున్నారు.

కొన్ని గ్రామాలలో వరద బాధితులు మంత్రిని కలుసుకొని తమ కష్టగాథలను వివరించగా ప్రభుత్వం తగు సహాయం చేయగలదని శ్రీ పట్టాభిరామారావుగారు హామీ యిచ్చారు. అవసరమయ్యే పక్షంలో ప్రభుత్వంనుంచి అప్పులు తీసుకోవచ్చు నన్నారు.

రామచంద్రపురం తాలూకాలో పంటనష్టం

రామచంద్రపురం తాలూకాలో గోదావరి యింకా ప్రవేశించి తాండవం చేస్తున్నది. గండికొట్టిన ప్రదేశంనుంచి యేనాంవరకు సుమారు 16 మైళ్లమేరవున్న పొలాలుకు మైళ్లి వెడల్పువున్న ప్రాంతమంతా సముద్రంగావుండి పొలాలలో సయితం నావలలో నే వెళ్ళవలసి వస్తున్నది. పరిచేలు కొత్తిమీద వుండడం వల్ల పంటలు పూర్తిగా నాశనమైనవి. రెమిషన్ యివ్వాలని చాకడిపోలు పెట్టవలెనని నిన్న యీ ప్రాంతం లో నావలలో పర్యటించిన విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావుగారికి వివిధ గ్రామాల ప్రజలు విజ్ఞప్తిచేశారు. ప్రభుత్వం తగిన సహాయం చెయ్యగలదని మంత్రి హామీయిచ్చారు. అవసరమైతే ప్రభుత్వంనుంచి అప్పులు తీసుకోవలసిందని సలహాయిచ్చారు.

కూళ్ళ, వాకదిబ్బ, చెంగేరు, పేకేరు గంగవరం మొదలగు గ్రామాలలో వరద నీరు ఇప్పటికీ అలానేవుంది. పల్లియులు ఏటిగట్టున పాకలు వేసుకొని దుర్భర జీవితం గడుపుతున్నారు. కూలినవూళ్లు ప్రంగిన పెంకుటిళ్ళు, మరి కొన్నేపటిలో పెట్టున పతనం కావలసున్న కొన్నియిళ్ళు, చెట్టుకొకరు, పుట్టకొకరు అయి చీలి నివసిస్తున్న పేదకుటుంబాలు- ఈ దీనావస్థ, ఈ దుర్భరస్థితి, ఎక్కడచూచినా. తిడిపిటిని చూస్తువుంటే కంటి తడిపెట్టని కఠినాత్ముడైనా వుండడు.

గండిని వెయ్యిమంది కూలీలు పూడుస్తున్నారు. నిన్న సాయంకాలానికి గండిమీదనుంచి నీరు ప్రవహించడం లేదు. వారంరోజులకు పరిస్థితి క్లిష్టంగానే వుండగలదు.

నిన్న మంత్రి శ్రీ పట్టాభి రామారావుగారు కూళ్ళ, మళ్ళపంచి, కోటిపల్లి, తిరోవరం, కోలమంట, పుకిపూడి పేకేరు, చట్టపాలిన గ్రామాలలో నావలలో పర్యటించారు. ఎర్పటచూచినా మోకాలుకు తక్కువలోతు నీరు లేదు. చట్టపాలిక, తంగేరు, కోటమంటలకు గోదావరి చాలా దూరంగా నేవుంది. అయినా ఇంకా నావల వినియోగం తప్పడంలేదు. మూడురోజులలో పరిస్థితి మెరుగుకావచ్చు.

10 వేల ఎకరాల పంటనష్టం

కోరంగి ప్రాజెక్టుకింద 10 వేల ఎకరాలపంట నష్టమైంది.

గోదావరి వరదలలో కొన్ని నావలు మునిగినట్లు కొందరు అసువులు బాసినట్లు ఇప్పుడిప్పుడే వార్తలు చేరుతున్నవి.

భార్యా బిడ్డలు పోగా భర్త వరదపాలు

(ఆంధ్రపత్రిక ప్రత్యేకప్రతినిధి)

రాజమండ్రి, సెప్టెంబరు 22: అమలాపురం తాలూకా కమిని గ్రామంలో ఒక కుటుంబం గోదావరిలో పడవ మునిగి ప్రాణాలు కోల్పోయింది. భార్యా బిడ్డలు పోగా భర్త ఆత్మబలిదానం చేసిన విషాద ఉదంతం యిక్కడి ప్రజలను కలచివేసింది.

కమిని గ్రామనివాసి సుపిల్లి సుబ్రహ్మణ్యం అనే మనుషుడు కాగా వరద వసుంధరి యెంచి 14 వ తేదీన తన భార్యా బిడ్డలను తమ్ముడు రామం భార్యా బిడ్డలను తీసుకొని బాలాంతరంకు నావలో బయలుదేరారు. రామం మనుషుడు కమిని లోనే ఉండిపోయారు. ఈ నావ మనుషు పల్లిలోడ్డుకు ఒక ఫర్లాంగు దూరంలో ఉన్నదనగా చెట్టుకు కొట్టుకొని నిలోల్తాపడింది. నావలో మొత్తం 16 మంది ఉన్నారు. ఆరుగురు పిల్లలతో సహా ఎనమండుగురు మరణించారు. రామం భార్య, రెండు సంవత్సరముల పిల్లతో సహా చెట్టును పట్టుకొని బ్రతికి బైటపడ్డారు. ఘటనాస్థలికుటుంబం వరదపాలు కావడం చూచి దుఃఖం ఆపుకోలేక ఆడుడు కూడా వరదలోకి దూకాడు.

సమితిలో టిబెట్టు సమస్య

ఐర్లాండ్ పూనిక

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబరు 22: టిబెట్టు సమస్యను పర్యవేక్షణ ప్రతినిధి సభలో దర్పాటు తీసుకురావటానికి ఐర్లాండు సిద్ధపడినట్లు తెలిసింది.

ఈ సందర్భంలో తాము చేసే ప్రతిపాదనను బలపరచటానికి ఎవరు ముందుకు వస్తారాఅని ఐరాండ్ ప్రయత్నిస్తున్నట్లు కూడా తెలిసింది.

ఐర్లాండ్ విదేశాంగ మంత్రి శ్రీ ఫ్రాంక్ ఐకెన్ నిన్న పర్యవేక్షణ ప్రతినిధి సభలో మాట్లాడుతూ టిబెట్టు విషయంలో 'సముచితమైన దీర్ఘకాలం' చేయటం 'సమర్థంగా' వుంటుందని అన్నారు.

ఐర్లాండ్ ప్రతినిధి వర్గం ఈ సందర్భంలో తమకు శుద్ధంగా నిలబడే విషయమై నార్వే, బర్మా, మలయా మొదలైన చిన్నరాజ్యాల ప్రతినిధులను కదిలించి చూస్తున్నట్లుకూడా తెలిసింది.

"ఆ వేశాన్ని అణచుకోవాలి"

న్యూయార్క్, సెప్టెంబరు 21: అమెరికా మాజీ-అధ్యక్షుడు శ్రీ హారీ ట్రూమన్ కేడిప్పట మాట్లాడుతూ రష్యా ప్రధాని శ్రీ నికితా క్రుశ్చేవ్, తన ఆవేశాన్ని అగుపులో వుంచుకోవడం అలవాటు చేసుకోవలసి వుంటుందన్నారు.

"ఈయనకు పత్రికా విలేకరుల సమావేశాల అలవాటులేదని నేను భావిస్తున్నాను" అని కూడా విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెబుతూ ఇలా అన్నారు:

"ఆయనకు అతిథ్య మిస్తున్నందున మనం అమర్యాదగా ప్రవర్తించరాదు. కాని ప్రశ్నలకు సమాధానాలు చెప్పడానికి శ్రీ క్రుశ్చేవ్ సిద్ధపడి వస్తుంటే, తన కిష్టంలేని ప్రశ్నలు అడిగారని కోపగించుకోనకూడదు. శ్రీ క్రుశ్చేవ్‌కు వేసిన ప్రశ్నలన్నీ పత్రికలలో నేను చదివాను. కాని వానికి ఆయన సూటిగా చెప్పిన సమాధానం ఒక్కటి నాకు కనిపించలేదు."

కాలదానం

(ఆంధ్ర పత్రిక విలేఖరి)

భువనేశ్వర్, సెప్టెంబరు 21: భూదానం మాదిరుగానే "కాలదానం" కూడా ఒకటి బయలుదేరింది. అంటే కానవస్థలో అందరినీ తలా కాస్సేపు మాట్లాడ నివ్వడం ముఖ్యమంత్రి, సభాపతి, కూడా ఇందుకు అంగీకరించారు.

సాయంత్రం 4 గంటలకు 20 మంది మాట్లాడ దలిచారు. వారందరికీ, తలా 5 నిముషాలు కేటాయించారు. గోదావరిపూరు ప్రాంతంలో కన్‌జారీ వరదల భీభత్సాన్ని వర్ణిస్తూ శ్రీ కొనూరు వరణబుల్లిక్, శ్రీ పీరకిశోర్ దాసు, చేసిన ప్రసంగాలు సభ్యుల పాసుభూతిని చూరగొన్నాయి.

"సాయుధ దళాలకు స్వస్తి చెబితే గొప్ప సాహసమే"

క్రుశ్చేవ్ ప్రతిపాదనను ప్రతిదేశం పరిశీలించదగునని నెహ్రూ వ్యాఖ్య

టోహరాన్, సెప్టెంబరు 22: సోవియెట్ ప్రధాని చేసిన నిరాయుధీకరణ ప్రతిపాదనలను తానింకా క్షుణ్ణంగా పరిశీలించలేదని, అయితే అది ప్రతి ఒక్కరు పరిశీలించదగిన సాహసవంతమైన ప్రతిపాదన అని మాత్రం తాను చెప్పగలనని ప్రధాని నెహ్రూ నేడిక్కడ పేర్కొన్నారు.

"వివిధ దళాలు ఒక్క పాలంగా ఆకస్మాత్తుగా, హఠాత్తుగా, తమకు వున్న నౌకా, వైమానిక, పదాతిదళాలన్నింటిని రద్దుచేసి వేయగల సాహసం కలిగివున్నదా? అని నేను ప్రశ్నించుకొంటున్నాను. అట్టి సాహసం వున్నదో లేదో నాకు తెలియదు" అని భారతప్రధాని పేర్కొన్నారు.

టిబెట్ లో జరిగిన సంఘటనలతో నిమిత్తంలేకుండా భారతదేశం గతంలో వలె ఇకముందు కూడా ఏ రాజ్యకూటంలోనూ చేరరాదనే విధానాన్ని అనుసరించగలదని ప్రధాని నెహ్రూ పునరుద్ఘాటించారు కూడా.

న్యూఢిల్లీకి బయలుదేరేముందు పత్రికా ప్రతినిధులతో ఆయన ముచ్చటిస్తూ శాంతియుత సహజీవనానికికూడా ఇదే సూత్రం వర్తిస్తుందన్నారు. కొందరు, తాదా కొన్ని దేశాలు శాంతియుత సహజీవన విధానానికి విరుద్ధంగా ప్రవర్తించినా భారతదేశం దానిని శిరసావహించగలదని అన్నారు.

సత్యమనేది సత్యంగానే నిలుస్తాందని, ఇంకొకరు అసత్యమాడితే నిజం అబద్ధంగా మారిపోదని ఉదాహరణగా ఆయన పేర్కొన్నారు.

ఒక ప్రశ్నకు శ్రీ నెహ్రూ సమాధానమిస్తూ తాను కమ్యూనిస్టుకానని, తన దేశంలో కమ్యూనిజం వ్యవస్థను కోరడంలేదని విశదపరిచారు.

బాగ్దాద్ రక్షణ వ్యవస్థ గురించి ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ పేరులు మారినంత మాత్రాన ఉద్దేశాలు మారవన్నారు.

న్యూఢిల్లీకి తిరిగి వెళ్ళేటప్పుడు శ్రీ నెహ్రూ కరాచీలో కొద్దిసేపు ఆగగలరని న్యూఢిల్లీనుంచి వచ్చిన ఒక వార్తను పాకిస్తాన్ పత్రికలు ప్రముఖంగా ప్రకటించినవి. కాని అది నిజమని యింకా ధ్రువపడలేదు.

హైదరాబాద్, సెప్టెంబరు 22:— తూర్పు గోదావరిజిల్లా వరదబాధితుల సహాయార్థం గవర్నరు శ్రీ భీమసేన్ సాచార్ ఆ జిల్లా కలెక్టరుకు మరో పది వేల రూపాయలను పంపారు. ఇంతకు పూర్వం గవర్నరు రు 2 వేలు పంపివున్నారు.

రహస్య పోలీసుదళం తగ్గింపు: శ్రీ క్రుశ్చేవ్ వెల్లడి

క్రూయిజర్లు తగ్గించి జలాంతర్గాములు పెంచుతున్నట్లు రష్యా ప్రధాని వివరణ

కాన్‌ఫ్రాన్సిస్కో, సెప్టెంబర్ 21: సోవియెట్ యూనియన్ తన రహస్య పోలీసుదళాన్ని, ఆపత్సమయ సహాయ సైనికదళాన్ని, "దమనచర్యల విభాగాన్ని" చాలావరకు తగ్గించివేస్తున్నదని శ్రీ నికితా క్రుశ్చేవ్ నేడిక్కడ పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

మధ్యతరగతి యుద్ధనౌకలలో (క్రూయిజర్‌లు) సూటికి 90 లోపుగా వీటిని వేస్తున్నారని ఇందుకు మారుగా నౌకా విధ్వంసానికి ఉపయోగించే జలాంతర్గాములను, టార్పెడోలను, మందుగుండు తొలగించే నౌకలను ఎక్కువగా చేస్తే గలమనికూడా సోవియెట్ ప్రధాని చెప్పారు.

కాన్‌ఫ్రాన్సిస్కో చుట్టూ నౌకలో 40 నిమిషాల ప్రయాణంలో అగ్నుతి విశేషాలనుచూస్తూ రష్యా నాయకుడు పై విశేషాన్ని వెల్లడించారు.

సూటికి 95 వంతులు తయారైన రేవో మాపో వినియోగంలోకి రావలసివున్న యుద్ధనౌకలు యుద్ధనౌకలు ఎన్నింటినో వదలివేస్తున్నారన్నారు.

"ఈ క్రూయిజర్‌లు క్రూయిజర్‌ల నిర్మాణం చాలా ఖరీదుతో కూడుకున్నవని, పైగా వాటివల్ల ప్రయోజనమా అంటే అంతంతమాత్రమే. మనుషయితే క్రూయిజర్‌లను విధ్వంసం చెయ్యాలంటే జలాంతర్గాములు చాలా యుద్ధానికి వచ్చినా క్రీల్చడానికి వీలు లేకపోయేగా. గాని ఇప్పుడు జలాంతర్గాములకు ఎగిరి భేధించే టార్పెడోలు వున్నవి" అని శ్రీ క్రుశ్చేవ్ తెలియజేశారుకూడా.

శ్రీ క్రుశ్చేవ్ తలపని తలంపుగా పేడోక సుందర దృశ్యే పందర్శనం నిమిత్తం ఉదయం 7.30 గంటలకే బయలుదేరారు.

పికిచోట్ రేవు కార్మికులను ఉద్దేశించి సోవియెట్ కార్మికులు ఎంతగా శాంతి కాంక్షిస్తున్నారో అమెరికన్ కార్మికులకూడా అంతగానూ శాంతి కాంక్షిస్తున్నారని అమెరికా పర్యటన వల్ల విదితమైనది" అని శ్రీ క్రుశ్చేవ్ ఉద్ఘాటించారు.

3 వ ప్రణాళికలో వ్యాపార రంగానికి రు 4500 కోట్లు

వాణిజ్యమండలి సమాఖ్య సూచన: పన్నుల విధానం మార్చాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22: తృతీయపంచవర్ష ప్రణాళిక కింద లక్షీస్తున్న 10,000 కోట్ల రూపాయల పెట్టుబడిలోను సూటికి 45 వంతులు ప్రయివేటు రంగానికి కేటాయించాలని భారత వాణిజ్య మండలుల ఫెడరేషన్‌వారు కోరుతున్నారు: ఇలాచేస్తే ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో కంటె సూటికి ఆరు రెట్లు అధికంగా ప్రయివేటు రంగానికి కేటాయించినట్లు కాగలదు.

అఖిల భారత కాంగ్రెసు కమిటీగారు చండీఘర్‌లో సమావేశపై తృతీయ పంచవర్ష ప్రణాళికకు తమ పృథ్వాన్ని నిర్ణయించుకోవనున్న సమయంలో "తృతీయ ప్రణాళిక— తాత్కాలిక ప్రతిపాదనలు" అనే పేరికింద ఫెడరేషన్‌వారు నేడు 82 పేజీల కరపత్రాన్ని ప్రచురించారు.

తృతీయ ప్రణాళికలో పరిశ్రమలకు, గనుల అభివృద్ధికి హెచ్చుగా పెట్టుబడులు పెట్టాలన్నారు. పారిశ్రామిక అభివృద్ధికి కేటాయించే 4000 కోట్ల రూపాయలలోను 8000 కోట్ల రూపాయలు ప్రయివేటురంగానికి ప్రత్యేకించాలన్నారు.

ఇనుము, ఉక్కు, పెట్రోలియం పరిశ్రమల అభివృద్ధిలో ప్రయివేటు రంగాన్ని కూడనివ్వాలన్నారు. భారీ పరిశ్రమల అభివృద్ధికి క్రిద్దిచూపినా, ద్రవ్యోల్బణం ప్రమాదాల నివారణకు అభివృద్ధి ఫలితాలను ప్రజలు అనుభవించడానికి వీలుగా నిత్యజీవితావసరవస్తువుల ఉత్పత్తికికూడా సమానమైనశ్రద్ధ చూపాలని కోరారు.

తృతీయ ప్రణాళికకు లక్షీస్తున్నట్లుగా పదివేలకోట్ల రూపాయల పెట్టుబడి పెట్టాలంటే వ్యక్తుల ఆదాయాలమీదను, కంపెనీల లాభాలమీదను పన్నులు బాగా తగ్గించాలని, పారిశ్రామికాభివృద్ధి కృషిలో ప్రయివేటు రంగానికి హెచ్చు వాటా యివ్వాలని, పరిపాలనావ్యవస్థను మెరుగుపరచాలని సూచిస్తున్నారు.

ఇప్పటిపన్నుల విధానం వల్ల పెట్టుబడులు రూపొందడం లేదని, పారిశ్రామికుని చొరవకు ప్రోత్సాహం వుండడం లేదని, అభివృద్ధికూడా కొనరాకపడం లేదని, కనక ప్రభుత్వాదాయానికి పన్నులరాని విధంగా పన్నులభారం తగ్గించే విధానాలను అనుసరించాలని భారత వర్తక వాణిజ్యసంఘాలకు ప్రతినిధిగావున్న ఈ సంఘంవారు తమ కరపత్రంలో కోరారు.

మరో 10 ఏళ్లపాటు షెడ్యూల్డ్ జాతులకు ప్రత్యేకస్థానాలు

ద్విసభ్యనియోజకవర్గాలకు స్వస్తి: కేంద్రప్రభుత్వ నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22: ఆంగ్లో-ఇండియన్లు, షెడ్యూల్డ్ కులాలు, తెగలకు శాసనసభలో ప్రత్యేక స్థానాల కేటాయింపు పద్ధతిని ఇంకో పదేళ్ళపాటు పొడిగించాలనీ, ఇప్పుడు అమల్లో ఉన్న ద్విసభ్య నియోజకవర్గాలకు రద్దు చేయాలనీ భారత ప్రభుత్వం నిర్ణయించింది.

దీనినిబట్టి ఆంగ్లో-ఇండియన్ ప్రతినిధులు మరో పది సంవత్సరాలవరకు నియమించబడుతూ వే ఉంటారు. షెడ్యూల్డ్ కులాలు, తెగలకు స్థానాలు ప్రత్యేకించబడుతూ ఉంటవి. ఇప్పటి వరకుద్విసభ్య నియోజక వర్గాలద్వారా వీరు ఎన్నుకోబడుతూవచ్చారు. ఈ నియోజకవర్గాలు ఒక పద్ధతి హింగువును, షెడ్యూల్డ్ కులాలు తెగల తాలూకు సభ్యుణ్ణి ఒకరిని ఎన్నుకుంటూన్నాయి. ఈ పద్ధతి గనుక రద్దుఅయితే ఇకనుంచి ఈ షెడ్యూల్డ్ కులాలు తెగలకు తమకు ప్రత్యేకించిన ఏకసభ్య నియోజకవర్గాలనుంచి ఎన్నిక అవుతారు. అలాంటి ప్రత్యేక నియోజకవర్గాలు భారతీయులందరూ వోటు వేయదగిన మిశ్రమ నియోజకవర్గాలుగా ఉంటవి. ఈ విధంగా ప్రత్యేక నియోజకవర్గాల ప్రమేయం తీరిపోతుంది.

నవంబరులో పార్లమెంటు సమావేశం అయినప్పుడు ఈ అంశానికి సంబంధించిన శాసనాన్ని తీసుకొనిరావటం జరుగుతుంది.

కర్నూలు, సెప్టెంబర్ 18: నంద్యాల మునిసిపాలిటీకి శ్రీయుతులు కొండయ్య, ఓబులపతిగార్లు పోటీ లేకుండా ఎన్నికైనారు. 22 స్థానాలకు 106 మంది పోటీ చేస్తున్నారు. ప్రస్తుత కౌన్సిల్ సభ్యులందరూ పోటీ చేస్తున్నారు.

బెంగాల్ శాసనసభలో ముష్టి యుద్ధాలు: పాదరక్షల ప్రయోగం

కలకత్తా, సెప్టెంబరు 21: బెంగాల్ శాసనసభలో ఇవాళ సభ్యులు ఒకరిపై ఒకరు చెప్పులు విసురుకున్నారు. బిగ్గరగా కేకలు వేసుకున్నారు. ఒక కమ్యూనిస్టుసభ్యుడూ, కాంగ్రెస్ సభ్యుడూ వరండాలోకి వెళ్ళి కలయబడి కొట్టుకున్నారు. ఒక మైక్‌స్టాండ్ మంత్రుల తలలమీదుగా ఎగిరివెళ్ళి అవతల పడింది. సభ అర్ధంతరంగా ఆగిపోయింది.

శాసనసభ సమావేశం ఈరోజే ప్రారంభమయింది. కలకత్తాలోనూ ఇతర చోట్లనూ ఇటీవల జరిగిన అల్లరులను పురస్కరించుకుని ప్రతిపక్షాలవారు తెచ్చిన 7 విరామతీర్మానాలు చర్చకు వచ్చాయి. ఆ తీర్మానాలప్రతిపాదకులు చేసిన ఆరోపణలకు పోలీసుమంత్రి శ్రీ కె. పి. ముఖర్జీ జవాబుచెప్పటం ప్రారంభమయిన కొద్దిసేపట్లో చెప్పులుఎగరటం మొదలు పెట్టాయి. బల్లలుగుద్దటం, కేకలు వేయటం ప్రారంభమైంది. ఆ రణగుణధ్వనిలో మంత్రి చెప్పేది ఏమీ వినపడలేదు. ఉన్నట్లుండి ఆయన ప్రసంగం చాలించి, తిరుమిదికివచ్చినడిచి చెప్పును తీసేందుకు కూర్చున్నారు.

ఈ గడబిడలో చాలామంది సభ్యులు బయటికి వెళ్ళిపోయారు. ఉపసభాపతి కూడా వెళ్ళిపోయారు. అయినా బల్లలు గుద్దేచప్పుడూ, కేకలూఆగలేదు. ఇదంతా జరుగుతున్నప్పుడు ముఖ్యమంత్రి శ్రీ బి. సి. రాయ్ సభలో లేరు.

ఒక అరగంటతర్వాత మళ్ళీ సభకూడి నప్పుడు కొంతమంది కాంగ్రెసుసభ్యులు కమ్యూనిస్టుపార్టీ వారు జోరుంగంగా తమ పని కోరాలని అన్నారు. కమ్యూనిస్టుసభ్యుల కేకలు అడ్డు పనాళ్ళ భూమిలో ఆ కాంగ్రెసు సభ్యులప్రదర్శనలు మునిగిపోయాయి. శ్రీ ఆనంద గోపాల్ ముఖర్జీ (కాం) బాధ్యతగల ప్రతిపక్షాలపక్షి సభ్యులు ఈవిధం ప్రవర్తించటం సిగ్గుచేటుఅని బెంగాలీ కు ఇది నామోషీ తెస్తుందనీ అన్నారు.

ప్రతిపక్షాలపక్షం నాయకుడు చెప్పవిసిరారని శ్రీ ముఖర్జీ అనగా శ్రీ జ్యోతి బాసు వెంటనే నిలబడి, 'అబద్ధం' అని గట్టిగా చెప్పారు. తిమ రెండు 'చెప్పులూ' రెండు కొళ్ళతూ వున్నవని చూపించారు. పోలీసుమంత్రి చెప్పినవి రారని ఆయన అన్నప్పుడు కాంగ్రెస్ సభ్యులు అడ్డుపనాళ్ళు వేశారు.

ఈ స్థితిలో ఉప సభాపతి సభను రేపటికి వాయిదా వేశారు.

కొట్లాట

సభ ప్రారంభంఅయిన తుణంనుంచీ వాతావరణం ఉద్రిక్తం కొనసాగుచ్చింది. ఇటీవలి అల్లరులలో మాసుకైన వారి స్మృత్యర్థం అందరూ ఒక్కనిమిషం నిశ్శబ్దత పాటించాలనే ప్రతిపాదనరాగా దాని పై ఘర్షణ లేకుండ. అక్కడకు ప్రజాసోషలిస్టుపార్టీ తిప్పు మిగతా ప్రతిపక్షపక్షాలవారంతా లేచి నిలబడి ఒక నిమిషంపాటు నిశ్శబ్దత పాటించారు.

అతి త్వరలో కొంతసేపటికి ఒక కమ్యూనిస్టు సభ్యుడు ఒక కాంగ్రెసు సభ్యు

(4-వ పేజీ చూడుము)

బొంబాయి విభజన

వచ్చే పార్లమెంటు సమావేశంలో బిల్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, సెప్టెం 21: పార్లమెంటు నవంబర్ సమావేశంలో బొంబాయి రాష్ట్ర విభజన బిలును ప్రతిపాదింపజేసేవచ్చునని ఇక్కడి అభిజ్ఞవర్గాలవారి ద్వారా తెలుస్తున్నది.

చండీఘర్ కాంగ్రెస్ సమావేశంలో పరిశీలన

చండీఘర్, సెప్టెం 21: ఈనెలాఖరున చండీఘర్ వద్ద సమావేశం అవుతున్న అఖిలభారత కాంగ్రెస్ సంఘం బొంబాయి రాష్ట్రాన్ని రెండుగా విభజించటాన్ని గురించి పరిశీలిస్తుందని బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవన్ తెలిపారు. అయితే సమావేశం ఈ అంశాలపై తుదినిర్ణయం చేయకపోవచ్చునని పేర్కొన్నారు.

ప్రత్యేక విదర్భరాష్ట్రం:

నాగపూర్, సెప్టెంబరు 21: ప్రస్తుత ద్విభాష బొంబాయి రాష్ట్రంనుంచి గుజరాత్, మహారాష్ట్ర, విదర్భరాష్ట్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు పార్లమెంటు శీతకాలపు సమావేశంలో భారతప్రభుత్వం విస్పష్టంగా ఒక ప్రకటన చేయాలని విదర్భ సమితికార్యవర్గం కోరింది. ప్రస్తుత రాష్ట్ర విభజనకు ఒప్పందాలు పూర్తి కావటంతోనే, ఒక తీర్మానం రూపంలో ఈ ప్రకటన చేయాలనిసమితి కార్యవర్గం పేర్కొన్నది.

టెండరు నోటీసు

పశువైద్య కళాశాలకు అనుబంధమై యున్న లైవ్ స్టాక్ ఫారమునకు ముర్రా గేదెలు, ముర్రా దున్నపోతులు కోరబడిన టెండరు గడువు దినము 12-9-59 నుండి 26-9-59 వరకు పొడిగించబడినది. టెండర్లు తే 28-9-59 న సాయంత్రము 4 గంటలకు ప్రిన్సిపాలు ఆఫీసులో తెరువబడును.

ప్రిన్సిపాలు,
పశువైద్య కళాశాల, వుస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్.

ఆగ్నేయ రైల్వే

వాల్తేరు స్టేషనులోని రైల్వే ఆవరణలోగల సైకిలుస్టాండు, పశులు, ఇతరు తెచ్చివుంచే సైకిళ్ళు, మోటారు సైకిళ్ళు జాగ్రత్తపరిచి, కాపాడేందుకు 1959 నవంబరు 1 వ తేదీనుండి 1962 అక్టోబరు 31 వ తేదీవరకు సైకిలుస్టాండు కంట్రాక్టు లైసెన్సు పొందగోరేవారి నుండి డిస్ట్రిక్టు ట్రాఫిక్ సూపరింటెండెంటు, ఆగ్నేయ రైల్వే, వాల్తేరువారు సీలు వేసిన టెండర్లు కోరుచున్నారు.

టెండరు, అగ్రిమెంటు ఫారములున్నూ, టెండరర్లకు సలహాలున్నూ ఫారములు గలపెట్టు 1 టికి రు 1 (ఈ సొమ్ము తిరుగరాదు) చెల్లించి ఈక్రింది సంతకంద్వారా వారి ఆఫీసునుండి పొందవచ్చును. ధరావత్తు సొమ్ము రు 25.

నిర్ణయించిన ఫారములో (పైన టెండర్లు (యితరులకు మార్చబడును) సీలు వేసిన కవర్లలో తిరుగు రశీదుగల రిజిస్టరుపోస్టులో క్రింది సంతకముదారు వారి ఆఫీసునకు 14-10-59 బుధవారం మ॥ 3 గంటలకు మించకుండా చేరేట్లు పంపవలెను. అప్పటికే వానిని బహిరంగముగా తెరువబడును.

డిస్ట్రిక్టు ట్రాఫిక్ సూపరింటెండెంటు, వాల్తేరు.

భారతప్రభుత్వము

ఆహార వ్యవసాయశాఖ

కంట్రాక్టులు 88/59/D

కాకినాడలో 15-10-59 తేదీనుండి గాని, ప్రభుత్వము నిర్ణయించు అట్టు పై తేదీనుండిగాని రెండు యేండ్ల కాలము ఆహారధాన్యములు, తొలుములు, ఇతర పదార్థములు, క్లీయరెన్సు మరియు స్టోరేజి పనులకు కంట్రాక్టర్లను నియమించుటకై భారత అధ్యక్షుని తరపున సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. ఈ టెండర్లు, డివిజనల్ డైరెక్టర్ (పుడ్) దక్షిణ ప్రాంతం, మంగళగిరిలాస్, 20, లజ్ అవెన్యూ, మైలాపూరు, మద్రాసు-4 వారికి 7-10 59 తేదీన పా॥ 4 గంటలలోగా చేరేట్లు పంపవలెను. (ఇవి ఇతరులకు మార్చకూడును) ఫారము 1-టికి ఖరీదు 15/- రొఖంగా చెల్లించి పై ఆఫీసునుండి పొందవచ్చును. (ఈ సొమ్ము తిరుగరాదు.) ఫారం ఖరీదుకు చెల్లించి పొందిన రశీదు టెండరుకు జతపరచవలెను. లేనంతట టెండరుకు ఆలోచింపబడదు. DA 540 (5ఙ)

సిటి ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టు

ఎం. సి. ఐ. టి. అక్టు 1950, సెక్షన్ నెం. 47 ప్రకారం

నోటీసు

కీల్పాక్ గార్డన్‌రోడ్డు ప్రాంతము, పేదల అభివృద్ధి పథకము

మద్రాసు నగరాభివృద్ధి బోర్డు ట్రస్టీలు, యీ క్రింది పెడ్యూలులలో వివరించిన వాగ్దానులలోగల ప్రాంతములలో పేదల అభివృద్ధి పథకమునకు పూర్వులు చేసిరని యీ నోటీసుద్వారా ప్రకటించుచున్నారు.

ఇందుకు సంబంధించిన వివరములు, యీ క్రింది పత్రములు ఆఫీసు వేళలలో (ఉ॥ 11 నుండి పా॥ 5 వరకు) ఆఫీసు పని దినములలో ఉచితముగా నెం. 33, మౌంట్ రోడ్, సైదాపేట, మద్రాసు-16 లోని బోర్డు ఆఫీసులో చూచుకొనవచ్చును.

(ఎ) పథకముయొక్క చిత్తు క్లాజులు (మార్పు చేయనివి).

(బి) పథకములో చేరిన ప్రాంతము పటము (ప్లాను నెం. 1)

(సి) బోర్డు స్వాధీనము చేసికొన దల చిన భూముల సవరణపట్టి.

(డి) అభివృద్ధి రుసుము వసూలు చేయ దలచిన భూముల సవరణ పట్టి.

పై (బి)లు(డి) డాకుమెంట్లు కొనదలచినవారు సెట్టు 1 టికి రు 4 (నాలుగు రూపాయలు మాత్రము) రొకము చెల్లించి, బోర్డు చేర్మన్‌నుండి పొందవచ్చును. ఈ పథకములోగల ఒక భాగమైన 2 వ ప్లాను కాపీలు కొనదలచిన వారు కాపీ 1 టికి రు 2 (రెండురూపాయలు వంతున రొకము చెల్లించి పొందవచ్చును.

పథకములోగల పై ప్రతిపాదనలకు అక్షేపణలున్న యెడల, 2-10.59 తేదీనగాని అంతకు ముందుగా గాని బోర్డు చేర్మన్ తీసికొనెదరు.

షెడ్యూలు

ఈ క్రింది హద్దులలోగల ప్రాంతము:

ఉత్తరము: ఒకేరి ముల్లా ఆర్. ఎస్. నెం. 80.

తూర్పు: కొత్త అవడి రోడ్.

దక్షిణం: కీల్పాక్ గార్డన్‌రోడ్. ఆర్. ఎస్. నెం. 83/2, 78, 82/2, అమింజీకరై నెం. 78.

పడమర: అయినావరం క్రోత్రియం నెం. 72. అమింజీకరై నెం. 78, ఆర్. ఎస్. నెం. 82/2.

మద్రాసు నగరాభివృద్ధి బోర్డు అధ్యక్షులు,
ట్రస్టీలకుగాను, వారి తరపున వారి సంతకముతో జారీ చేయబడినది.

(సైన్) ఆర్. జ్ఞానోలివు,
ఎం. ఏ. ఇ. ఏ. ఎస్.
చేర్మన్.

33, మౌంట్ రోడ్, సైదాపేట,
మద్రాసు-15

కావలెను

ఈ క్రింది ఊళ్ళలో ఆంధ్రపత్రిక, పచ్చిత్ర వారపత్రిక భాగములను వారి స్వంతిబాధ్యత విక్రయించుటకు న్యూస్ వెండర్లు కావలెను.

ఊరు	జిల్లా
—	—
ఎంగిగామ	కృష్ణా
పెదన	,,
గుడివాడ	,,

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

విజయవాడ ప్రిన్సిపల్ డిస్ట్రిక్టు కోర్టులో

S. C. 727/1959

వాది: శ్రీ పత్తి రాధాకృష్ణమూర్తి.

ప్రతివాది: చేకూరు వెంకట సుబ్బయ్య

పై నెంబరున ప్రతివాది మీద ప్లయింటులో వ్రాసిన ప్రకారం రావలసిన (పాంశరి నోటు బాకి మొత్తం రు.81.60 వడ్డీతోలేకు వాది దాఖలుచేసిన దావాకు గి 25-9-59న పై ప్రతివాది పై కోర్టు వారి యొగుట హాజరయి ఆక్షేపణలు తెలుపుకొనని యెడల ఏకపక్షముగు తీర్పునిందబడునని యిందువల్ల తెలుపడమైనది.

కొరుకుపల్లి కోదండరామయ్య,
వాదిరిరిపు అడ్వకేటు.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సు శాఖ

నెల్లూరు

పని పేరు: తుంగవాకుకు అప్పు సముద్రమునద్ది క్రొత్త చెరువు నిర్మించుట - ఉభయగోదావరి తాలూకా, నెల్లూరు జిల్లా, మూపరింటెండింగు ఇంజనీరు గారి ఆఫీసులో 17-10-59 న పైపని కి-2 ఫారములో సీల్డు టెండర్లు తీసుకొనబడును. టెండరు డాక్యుమెంట్ల ఖరీదు రూ-10-00 వి. పై

టెండరు డాక్యుమెంట్లు కోరుటకు ఆఖరు తేది: 8-10-59.

టెండరు ధరావతు రుసుము రు 8,500

ఫిరోజ్ బక్షీరుద్దీన్ అహమ్మద్ ఖాన్
మూపరింటెండింగ్ ఇంజనీరు
నెల్లూరు సర్కిల్, నెల్లూరు.

విశాఖపట్నం ఎస్టేట్సు ఎబోలిషన్ ట్రిబ్యునల్ అందు జిల్లా జడ్జివారి కోర్టులో

T. O. P. No. 286 and 287/59.

పిటిషనర్లు: 1. భేల్లాసత్యనారాయణ, 2. బడ్డాయిని చిన్నప్పధోర, 3. తల చుట్లయోగి పురవు అప్పలశాయుడు.

రెస్పాండెట్లు: 1. ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటువారి తరపున శ్రీకాకుళం కలక్టరు వారు, 2. బడ్డాయిని జోగులుధోర

నోటీసు

యిందుమూలముగా సమస్తమయిన వారికి తెలియచేయడమేమనగా శ్రీకాకుళంజిల్లా చీపురుపల్లి తాలూకా శివ్వంధోర గ్రామం తాలూకు డివోజిట్టులో యున్న advance Compensation లో నుంచి 1 వ పిటిషనరు రు 3990/-లున్నూ, 2 వ పిటిషనరు రు 160/-లున్నూ, 3 వ పిటిషనరు రు 410/-లున్నూ interim paments లో నుంచి 1 వ పిటిషనరు రు 1060/-లున్నూ, 2 వ పిటిషనరు రు 44/-లున్నూ, 3 వ పిటిషనరు రు 111/-లున్నూ తిమ, తమ వాటాలకు యిప్పించవలయునని కోరుచూ పిటిషనర్లు పై నెంబరు పిటిషనులు దాఖలుచేయగా సదరు పిటిషనులు 24-9-59 తేదీ ఉదయం 11 గంటలకు వాయిదాలు పడినవి. కాబట్టి ఎవరికైనా యింగుకు ఆక్షేపణలున్న ఎడల కోర్టువారి ఎదుట 24-9-59 తేదీ ఉదయం 11 గంటలకు చెప్పుకోవలయును. లేనిఎడల సదరు పిటిషనులు వారి పరోక్షమందు విచారింపబడును.

విశాఖపట్నం 3-9-59. | వడ్లమాని శ్రీరామమూర్తి పిటిషనర్ల అడ్వకేటు.

హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్

హైకోర్టు ఆఫ్ జుడికేచరు

O. P. No. 14/59

C. M. P. No. 522/59

డి. వి. శే. శర్మ — పిటిషనరు

1. విజయపురి, ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున శ్రీ పి. లింగేశ్వరరావు, రిజిస్టర్డు ఆఫీసు: కైరతాబాద్, హైదరాబాద్.
2. పి. లింగేశ్వరరావు,
3. కె. హరి అంజయ్య,
4. వై. రామబ్రహ్మం,
5. పి. హెచ్. వెంకటేశ్వరరావు,
6. నోరి రాధాకృష్ణమూర్తి

— రెస్పాండెంట్లు.

ఒకటవ రెస్పాండెంటు కంపెనీ పై డింగుచేయుటకు పై ఓ. పి. దాఖలు చేయబడి, 28-10-59 విచారణ చేయబడుటకై ఉత్తర్వులు కావింపబడినది.

పైన తెలిపిన C.M.P., ఇంటీరియం రిసీవరును లేక ప్రావిజనల్ లిక్విడేటరు నియమించుటకున్ను, ఇతర అవసరమైన సహాయములు పొందుటకు అవసరంగా ఆర్డర్లు యిప్పించమని కోరుతూ దాఖలు చేయబడినది. ఇందుకు సంబంధించిన నోటీసు ఒక వారంలోగా జారీకావుడి కోర్టుకు వాపసు రావలెనని 11-9-59 తేదీన ఉత్తర్వు కావింపబడినది.

ఇందులో ఆసక్తిగల వారందరు, హైకోర్టుకు పై తేదీన హాజరై తమ వాదనలు తెలుపుకొనేందుకై ఈ ప్రకటన జారీచేయబడినది.

బి. రాజభూషణరావు,
అడ్వకేటు
1-1-5671 హుస్సేనీ 5, ముషీరాబాద్
హైదరాబాదు, (ఏ. పి.), 15-9-59.

FOR SALE

Sparingly used Ruston 8 HR 47 BHP cold starting engine with self-starter. Contact Swamy, 35/37 Thambu Chetty St, Madras-1.

రంగాచార్య అష్టాంగాయుర్వేద వైద్యశాల

B-2, పట్టాభిపురం, గుంటూరు.

ఇందు ఆయుర్వేద పద్ధతిని, నిరాశ పొందిన పక్షవాతాభులు సందర్శించగలరు. 60 మంది రోగులకు వసతి గలదు. ఇందు ప్రకృతి వైద్యము గూడ జేయబడును. అపస్మార, ఉదావర్త రోగములకు ప్రత్యేక పరిశోధన యేర్పాటు చేయబడియున్నది.

కావలెను

పశ్చిమ గోదావరిజిల్లాబోర్డు యాజమాన్యమునందు గల రూరల్ ఆయుర్వేద డిస్పెన్సరీలందు పనిచేయుటకు గాను L. I. M మరియు కళాశాలలలో చదివిన B కాసు అర్హతగలవారిచదువుండి ది 30-9-59 తేదీలోగా పశ్చిమ గోదావరిజిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసరు గారి చేర దరఖాస్తులు కోరడమైనది. గవర్నమెంటువారు నిర్ణయించిన పట్టిడీ చెల్లించబడును. సదరు దరఖాస్తులతో బాటు వారియొక్క డిప్లొమా. రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు వకళ్లు. పుట్టిన తేదీ. కులము వగైరా వివరములు జతపర్చవలెను.

జి. సత్యనారాయణ,
For స్పెషల్ ఆఫీసర్.
పశ్చిమ గోదావరిజిల్లాబోర్డు ఆఫీసు
ఏలూరు ది. 14-9-1959.

ఆగ్నేయ రైల్వే

ఈ క్రిందివానిని సప్లయి చేయుటకు సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

(i) టెండరు నెం. CON/GM/58/D/59 పుల్ ఓవర్ రాడ్, బోలులు, పాయింటు లీవర్ వగైరాలు సప్లయి చేయుటకు టెండరు. వివరములు టెండరు షెడ్యూలులో గలవు. టెండరు విలువ మొత్తము రు. 1,50,000. దరావతు సొమ్ము రు. 1000. టెండర్లు 27-10-59 తేదీ మ॥ 3 గంటలకు తెరువబడును.

(ii) టెండరు నెం. CON/GM/54/F1/59 ఎం. ఎస్. పాల్ ఫెన్సింగ్ 10,000 ఆర్ ఎఫ్ టి, సప్లయి చేయుటకు టెండరు. (ఎం ఎస్ పాలిసేడ్ పూర్తి డ్రాగ్ నెం. 15889 కి ఇ ప్రకారము వుండవలెను). ధరావతు రు. 1000. టెండర్లు 26-10-59 తేదీ మ॥ 3 గంటలకు తెరువబడును.

టెండరు ఫారములు కంట్రోలర్ - ఆఫ్ స్టోర్సు, (కన్‌స్ట్రక్షన్ సెక్షన్) ఆగ్నేయ రైల్వే, గార్డన్ రీచ్, కలకత్తా-23 వారి వద్దనుండి ఒక్కొక్క టెండరు కాపీకి రు. 5 వంతున ఇతర ప్రాంతాల ఫరములు వారు మనియార్డరుద్వారా చెల్లించియు స్థానిక ఫరములు వారు నేరుగా చెల్లించియు సదరు చీఫ్ క్యాషియర్, ఆగ్నేయ రైల్వే, గార్డన్ రీచ్, కలకత్తా-23 వారినుండి పొందిన క్యాష్ రశీదును హాజరు పరచి పొందవచ్చును. ఈ సొమ్ము తిరుగజమరాదు.

బయానా సొమ్ము క్రింద, పైన తెలిపిన నగదు చీఫ్ క్యాషియర్, ఆగ్నేయ రైల్వే, గార్డన్ రీచ్ కలకత్తా వారిపద్దు డిపాజిట్టుచేసి, పొందిన రశీదును, టెండరుతో జతపర్చవలెను. లేనంతట సదరు టెండర్లు నిరాకరింపబడును. రైల్వేచే అమోదింపబడియున్న కంట్రాక్టర్లు, ఈ రైల్వేలో యిదివరకే రు. 1000 డిపాజిట్టు కట్టియున్న యెడల, వారు మరల డిపాజిట్టు కట్టనవసరం లేదు. ఈ రైల్వే కంట్రాక్టర్ల పట్టిలో లేని కంట్రాక్టర్లు తాము ఇక్కడంటార్సు చెల్లించిన పట్టీలు కటుకూడా టెండరుతో పంపవలెను.

జనరల్ మేనేజర్.

ది స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

కొన్ని పరిమాణములకు చెందిన జెయింట్ టైర్లు, ట్యూబులు లభించడం చాలా కష్టముగా వుంటూన్నందువలన, 8.25-20 మరియు 9.00-20 (10 & 12 ప్లయి) పరిమాణములలో టైర్లు, ట్యూబులు అధికంగా దిగుమతి చేసికొనేందుకు స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్‌చే ఏర్పాటు కావింపబడినది. ఈ దిగుమతులు, ప్రభుత్వం నిర్వహించే రవాణా సంస్థలు మరియు మోటారు తయారుచేయువార్లు అవసరములు తీర్చేందుకుఉపయోగింపబడును ఎక్కువ వలాలీలు, లేక బస్సులు వగైరాగల వారి అవసరములుకూడా గమనింపబడును. కాబట్టి పైగు తిమ ఆర్డర్లను స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, సరస్వతిభవన్ 'ఇ' బ్లాక్ కాటాన్ స్ట్రీట్, న్యూఢిల్లీకి పంపవలెను దరఖాస్తుల పరిశీలనమును బట్టి యిచ్చి విడుదల చేయబడును. ఇతర పరిమాణముల టైర్లు, ట్యూబులు కూడా స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ దిగుమతి చేసికొనేందుకు యేర్పాటు చేయుచున్నది.

పరిమాణం	పంపు:
7.50-20	10
7.50-20	12
10.00-20	12
11.00-20	12
11.00-20	14

టైర్లు నిజముగా వాడేవారు, తమకు ఇతర విధములుగా యిని అవలభింపకున్న యెడల, వారు ఇందుకు సంబంధించి అధికారుల నుండి తమ అవసర విషయమై క్రమమైన సర్టిఫికేటు పొందినట్లే అందు కార్పొరేషన్‌వారికి దరఖాస్తు చేయగోరడమైనది.

బి. బి. సక్సేనా,
DA-1080 (2) డైరెక్టర్.

క్రీడారంగం

ఆసియాకప్ ఫుట్‌బాల్ పశ్చిమ మండలం పోటీలు

డిసెంబరు 5 న కేరళలో ప్రారంభం

కలకత్తా, సెప్టెంబర్ 21: ఆసియాకప్ ఫుట్ బాల్ ఛాంపియన్‌షిప్ పశ్చిమమండలం పోటీలు ఎర్నాకులంలో డిసెంబరు 5 నుంచి 20 వ తేదీవరకు జరుగుతవని అఖిలభారత ఫుట్ బాల్ సమాఖ్య కార్యదర్శి శ్రీ కె. జియాఉద్దీన్ నేడు ఇక్కడ ప్రకటించారు.

అఖిలభారత ఫుట్‌బాల్ సమాఖ్యకు భారీకార్యక్రమం ఉన్నది. పైగా డిసెంబరు 4 వ తేదీలోగా ఆసియాకప్‌పోటీలకు జట్టు పంపడం సాధ్యం కాదని ఇజిప్టు తెలియపరిచినది. ఈ కారణాలచేత ఈ దిగువ పేర్కొన్న టూర్నమెంటుల తేదీలు మార్చవలసి వచ్చినదని శ్రీ జియాఉద్దీన్ చెప్పారు:

(1) కె. సి. ఎస్. టూర్నమెంటు - నవంబరు 22 లోగా సమాప్తం కావాలి. (2) రోవర్స్‌కప్ టూర్నమెంటు - నవంబరు 29 లోగా సమాప్తం కావాలి, (3) నాగాంగ్‌లో జాతీయ ఛాంపియన్ పోటీలు - అక్టోబరు 15 నుంచి నవంబరు 1 వరకు. (4) ఆసియాకప్ పశ్చిమ మండలం పోటీలు - ఎర్నాకులమ్‌లో డిసెంబరు 5 నుంచి 20 వరకు. (5) ఒలింపిక్ టూర్నమెంటు తొలి రౌండులో ఆఫ్‌ఘనిస్తాన్, భారతదేశాలకు రెండవపోటీ-ఢిల్లీలో డిసెంబరు 25 వ తేదీని. (6) దుర్యాండ్ కప్ టూర్నమెంటు-1960 జనవరి 10 లోగా పూర్తికావాలి. (7) యువాటా ఉక్కు సంస్థ జట్టుతో పోటీలు - అక్టోబరు 1 నుంచి 15 వరకు.

యువాటాజట్టు కార్యక్రమం

యువాటా ఉక్కు సంస్థ పోటీల కార్యక్రమం వివరాలు: (1) అక్టోబరు 3- ఛర్రిపూర్‌లో తూర్పు రైల్వే స్పోర్ట్సుక్లబ్‌తో పోటీ. (2) అక్టోబరు 5- బర్నాపూర్‌లో స్థానిక జట్టుతో పోటీ. (3) అక్టోబరు 7- జమ్‌షెడ్‌పూర్‌లో స్థానిక జట్టుతో పోటీ. (4) అక్టోబరు10-బర్ డ్వాన్‌లో దుర్గాపూర్ జట్టుతో పోటీ (5) అక్టోబరు 13 కు లీలో స్థానికజట్టుతో పోటీ. వేరొక పోటీ కూడా తరువాతి ఏర్పాటు చేసే అవకాశం ఉన్నది.

రు 175 వేల ఖర్చు

ఎర్నాకులమ్, సెప్టెంబరు 21: ఆసియాకప్ ఫుట్‌బాల్ పశ్చిమ మండలం పోటీలను కేరళ ఫుట్ బాల్ సంఘం ఇక్కడ నిర్వహిస్తుంది. టూర్నమెంటు నిర్వహణకు సంఘం నేడు ఇక్కడ సమావేశమై ఆపోటీలు కార్యక్రమం వివరాలు గురించి చర్చించినది.

ఆసియాకప్ పోటీలు నిర్వహించడానికి 1,75,00 రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేశారు.

ఈ పోటీలలో పాకిస్తాన్, సింహళం, ఆఫ్‌ఘనిస్తాన్, బర్మా, ఇజిప్టు, భారతదేశాల జట్లు పాల్గొంటవి.

మొత్తం 15 పోటీలు జరుగుతవి. వాటిలో 12 లీగ్ పద్ధతి పైన, మూడు నాకౌట్ పద్ధతి పైన జరుగుతవి.

మహమ్మడన్ స్పోర్టింగ్, గూర్ఖాజట్లు పోటీ డ్రా

కలకత్తా, సెప్టెంబరు 21: ఐ. ఎఫ్. ఎ. షీల్డ్ ఫుట్‌బాల్ టూర్నమెంటు సెమీఫైనల్ రౌండులో ఈ వేళ మహమ్మడన్ స్పోర్టింగ్ (కలకత్తా), గూర్ఖాబ్రిగేడ్ (థేలాడూన్) జట్లకు రెండవ పర్యాయం జరిగినపోటీ తిరిగి డ్రా అయినది. ఉభయ పక్షాలవారు గోలుచేయలేదు.

అటలో మహమ్మడన్ జట్టు దే పైచేయి ఉన్నది. కాని ఫార్వర్డ్సు గోలుచేయడానికి లభించిన అవకాశాలు వినియోగించుకోవలేక పోయారు. బాక్సు ముస్టాక్, రఫత్ చాలా సమర్థంగా గూర్ఖా ఫార్వర్డ్సు దాడులను విజయవంతంగా నిరోధించారు.

మైసూరుజట్టు ఎన్నిక

బెంగుళూరు, సెప్టెంబరు 21:— జాతీయ ఫుట్ బాల్ ఛాంపియన్‌షిప్ దక్షిణ మండలం లీగ్ పోటీలు ఇక్కడ సెప్టెంబరు 27 నుంచి అక్టోబరు 4 వ తేదీవరకు జరుగుతవి. ఈ పోటీలలో పాల్గొనే మైసూరు జట్టుకు ఈ దిగువ పేర్కొన్న ఆటగాళ్లు ఎన్నికైనారు.

నటరాజ్, సత్యనారాయణ, జయరాం, మహదేవన్, కృష్ణ, జహీర్, అమీర్, వెబాస్టియన్, మణ్యుగం, బసవన్న, నారాయణస్వామి, కలీముల్లా, బక్షుల్లా, అరుణాచలం, మజీల్లా, ఆంథోని, జార్జి, వరదరాజ్.

రగ్బీ పోటీలలో దక్షిణభారత జట్టు గెలుపు

కలకత్తా, సెప్టెంబరు 21: అఖిలభారత రగ్బీ టూర్నమెంటులో ఈ వేళ పింపరి కింజట్లు (క్రింపటి ఏడాది ఛాంపియన్‌షిప్ గెలిచారు) 89 పాయింట్లు (ఆరు గోల్సు, మూడు ట్రైస్) - మూడు పాయింట్లు ఒక పెనాల్టీగోల్) స్కాట్లు తో డిఫెన్సు కు ఒడించి సెమిఫైనల్ రౌండు చేరుకొన్నది.

క్వార్టర్ ఫైనల్ రౌండులో జరిగిన రెండవ పోటీలో దక్షిణభారతజట్టు 12 పాయింట్లు (ఒక పెనాల్టీగోల్, మూడు ట్రైస్-0 స్కాట్లుతో డోర్సు ను ఓడించినది.

సెమీ ఫైనల్ లో సింహళం, దక్షిణ భారతజట్లకు పోటీ జరుగుతుంది.

ఈ పోటీలు నిన్న ప్రారంభమైనవి. మొదటి పోటీలో ఆ స్కాంట్లు జట్టు 6 పాయింట్లు (రెండు ట్రైస్) 0 స్కాట్లుతో బెంగాల్ టైగర్స్ ను ఓడించినది.

'గ్రామవైద్య' పరీక్షఫలితాలు

హైదరాబాదు, సెప్టెంబరు 17: ఆంధ్రప్రదేశ్ లో 1959 జూన్‌లో జరిగిన 'గ్రామవైద్య' పరీక్షలలో ఈ క్రింది నంబర్లుగల అభ్యర్థులు పుత్తీర్ణులయ్యారు.

17 19 37 41 42 45 48 50 52 53 55 56 60 67 69 74 75 76 77 78 79 80 81.

ఉస్మానియా సెనేటు ఎన్నికలు

తెలంగాణా స్థానిక సంస్థల ప్రతినిధులు

హైదరాబాద్, సెప్టెంబరు 19:— ఈ క్రింది కాంగ్రెసువారు తెలంగాణా స్థానిక సంస్థల నియోజక వర్గములనుండి ఉస్మానియా విశ్వవిద్యాలయం సెనేటు సభ్యులుగా ఎన్నికైనారు.

శ్రీ హీరాలాల్ మోరియా (ఖమ్మం), యం. బాగారెడ్డి (మెదక్) రఘునాథ్ కాచే (కరీంనగర్) ఇబ్రహీం అన్సారి (మహబూబ్ నగర్) కె. గోపాలంరావు (వరంగల్లు) వీరమల్లప్ప (హైదరాబాద్ జిల్లా) శ్రీమతి కాంతారావు (అదిలాబాద్) కోబాటి నారాయణరావు (నల్గొండ.)

విద్యుత్ ఆఘాతంపల్ల తోటి మరణం

హైదరాబాద్, సెప్టెంబర్ 18: రాములు అనే తోటివాడు నిన్న వివాద పరిస్థితుల్లో విద్యుత్ ఆఘాతం వలన మరణించాడు.

గోపి హోటల్ నిజ్జనిరోద నీటి తొట్టెను బాగుచేసే నిమిత్తం రాములు ఎంపగా వాడు ఆక్కడ పడివున్న తీగను తాకినట్లు తెలుస్తోంది. మూలుగు చిని బసలోని వారు రక్షించాలని వెళ్ళారు కాని వారికి కూడా విద్యుత్ అందుతగిలింది. జంటనగరాల్లో ఇల్లాజరగటం ఇది రెండవ సారి. కొన్ని రోజుల క్రితం సికింద్రాబాద్ లో పిల్లలు పడిన తీగలు తాకినందున దంపతులు ఇద్దరు చనిపోయారు.

మామూలుగా శివపరీక్షు జరిపి ప్రమాద వశాత్తు మరణించినట్లు నమోదు చేశారు.

వ్యవసాయ మంత్రి పర్యటన

హైదరాబాదు, సెప్టెంబరు 20: వ్యవసాయశాఖ మంత్రి (శ్రీ పి. తిమ్మారెడ్డి సెప్టెంబరు 26 వ తేదీ రాత్రి నెల్లూరు, గూడూరు, వెంకటగిరి, కాళహస్తి, తిరుపతి, తిరుచానూరు, పాకాల, బాలమరి చిగరు, పాకూరు, కల్లూరు, పీలేరు, రాయచోటి, గుర్రంకొండ, వాయల్పాడు, మదనపల్లి, పుంగనూరు, పలమనేరు మొదలగు ప్రదేశాల పర్యటనకు బయలుదేరుతారు. 29 వ తేదీన తిరిగివస్తారు.

విజయవాడ

(857.1 మీటర్లు)

ఉ॥ 6.30 సుప్రభాత్, 6.35 కార్యక్రమ వివరణ, 6.40 భక్తిరంజని, 7.00 తె. వా. 7.15 కోరుమిల్లి రామదాస్: నాదస్వరం (విజయవాడనుండి రిలే), 7.45 సంగీత శిక్షణ, 8.00 ఆం. వా. 8.15 హిం. వా. 8.30 హిం. సంగీతపాఠం.

మ॥ 12.30 కా. కార్యక్రమం, 1.00 స్త్రీల కార్యక్రమం (ఉర్దూ); 1.30 ఎన్. ఎన్. జయకుమార్, 1.50 తె. వా. 2.00 శాస్త్రీయ సంగీత, 2.10 ఉ. వా. 2.20 మా పాఠశాలలకు (ఉర్దూ), 3.45 మా. పా. విద్యార్థులకు (విజయవాడనుండి రిలే).

సా॥ 6.00 స్థానిక ప్రకటనలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 మరాటీ క్రోలికలు 7.00 తె. వా. 7.15 ఉ. కార్యక్రమం, 7.30 రాష్ట్రాభివృద్ధి విషయాలు: చర్చ, 7.45 రాగం, తానం, పల్లవి, 8.30 రేడియో నాటకం, చిత్రం, 8.40 విరామ సంగీతం, 8.45 సుగమ సంగీత, 9.00 ఆం. వా. 9.15 ఉ. వా. 9.30 అ. భా. నాటక కార్యక్రమం, 10.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

(42.02 మీటర్లు)

ఉ॥ 6.30 ఎ వలె.

(30.86 మీటర్లు)

మ॥ 12.30 ఎ వలె 1 ఎ. ఆర్. వెంకటరామన్ 1.30 ఎ వలె 2.10 శాస్త్రీయ సంగీత 2.20 ఎ. ఆర్. వెంకటరామన్ 2.50 వాతావరణ సూచన 3.45 ఎ వలె.

(60.14 మీటర్లు)

సా॥ 6 ఎ వలె 6.15 గ్రా. కార్యక్రమం 7 తె. వా. 7.15 గ్రా. కార్యక్రమం 7.30 ఎ వలె 9.15 లలిత సంగీత: పి. సావిత్రి దేవి 9.30 ఎ వలె 10.30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

(857.1 మీటర్లు)

ఉ॥ 6.30 సుప్రభాతం 6.40 భక్తిరంజని: రామదాసుకీర్తనలు 7.0 తె. వా. 7.15 కోరుమిల్లి రామదాస్, నాదస్వరం.

మ॥ 1.30 కా. కార్యక్రమం (హైదరాబాద్ నుండి రిలే) 1.0 టి. ఎల్. ప్రసూనాంబ 1.30 లలిత సంగీతం 1.50 తె. వా. 2.30 క్రోలికలు కోరిన పాటలు 3.45 న్యూమిక పాఠశాలలకు 4.15 వాతావరణ సూచన.

సా॥ 6.0 స్థానిక ప్రకటనలు 6.5 ప్రాంతీయ వార్తలు 6.15 గ్రా. కార్యక్రమం 7.0 తె. వా. 7.15 గ్రా. కార్యక్రమం 7.30 రాష్ట్రాభివృద్ధి విషయాలు (హైదరాబాద్ నుండిరిలే) 7.45 రాగం, తానం, పల్లవి (మద్రాస్ నుండి రిలే) 8.30 ఫిల్మ్ నుంచి రిలే 8.40 కోరుమిల్లి రామదాస్: నాదస్వరం 9.0 ఆంగ్ల వా. 9.15 ఫిల్మ్ సంగీతం 9.30 అ. భా. నాటక కార్యక్రమం (హైదరాబాద్ నుండి రిలే) 10.30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాస్ (ఎ)

(319.1 మీటర్లు)

ఉ॥ 6.55 మంగళగానం 7 సుప్రభాతం 7.10 తేటి కార్యక్రమ వివరణ 7.15 తె. వా. 7.30 వసంతగోపాలకృష్ణన్ 8 మధురగీతం.

మ॥ 1 మహిళామండలి 1.30 గానమంజరి 1.40 హిం. వా. 1.50 గీతమంజరి 3 తె. వా. 2.10 వాతావరణ సూచన.

సా॥ 5.30 ఎస్. నారాయణస్వామి పిళ్ళై: నాదస్వరం 6.05 ప్రాంతీయ వార్తలు (తమిళం) 6.15 గ్రామస్థులకు (తిరుచ్చినుండి రిలే) 7.15 తె. వా. 7.30 (తిరుచ్చినుండి రిలే) 7.40 వాద్య సంగీతం 7.45 రాగం, తానం, పల్లవి 8.30 ఫిల్మ్‌నుండి రిలే 8.40 వాద్య సంగీతం 8.50 సంగీతమాల 9 టి. ఎ. జయరామన్ 9.30 అ. భా. నాటక కార్యక్రమం (తమిళం) 10.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.3, 41.32 మీటర్లు)

ఉ॥ 6.55 ఎ వలె 7.00 తె. వా. 7.15 సంగీతమంజరి 7.30 ఎ వలె 8.00 ఆంవార్తలు.

(211.3, 32.28 మీటర్లు)

మ॥ 12.00 కా. కార్యక్రమం (తమిళం) 1.00 కదంబం 1.30 ఆం. వా. 1.40 గాత్ర సంగీతం 1.50 తె. వా. 2.00 లలిత సంగీతం.

(211.3, 60.98 మీటర్లు)

సా॥ 5.30 పాశ్చాత్య సంగీతం 5.50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం) 6.00 ఆం. వా. 6.05 ఎ వలె 6.15 సి. లలిత, సి. సరోజ 7.00 తె. వా. 7.15 వయోలిన్: నిలయ విద్వాంసుడు 7.45 ఎ వలె 8.30 క్రోలికలు కోరినపాటలు 9.00 ఆం. వా. 9.15 క్రీడా సమీక్ష 9.25 వాద్యసంగీతం 9.30 ఆం. భా. నాటక కార్యక్రమం (తెలుగు) (హైదరాబాద్ నుండి రిలే) 10.30 ప్రసార సమాప్తి.

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాదు, సెప్టెంబరు 22

(శ్రీ శ్ర

చంద్రగోళానికి మానవ ప్రయాణ సమస్యలు

రష్యన్ శాస్త్రజ్ఞుని వివరణ

అంగారక, శుక్ర గ్రహాలకు సైతం రాకెట్లు పంపగల దక్షత ఉన్నట్లు ఫెడిరోవ్ వెల్లడి

హాంకాంగ్, సెప్టెంబరు 21: సోవియట్ శాస్త్రజ్ఞుడు ఈజినీ ఫెడిరోవ్ చైనా అధికార వార్తాసంస్థ విలేఖరితో మాట్లాడుతూ, అంగారక శుక్ర గ్రహాలకు రాకెట్లను పంపడానికి, ఆ రాకెట్ల బరువు, వేగం, చోదకశక్తికి తగిన సదుపాయాలు, ఏర్పాట్లు రష్యన్ శాస్త్రజ్ఞులకు కలవని చెప్పినట్లుగా ఆ వార్తాసంస్థ నేడు మాస్కోనుంచి ప్రకటించింది.

అయితే ఈ గ్రహాలమీదకు రాకెట్లను పంపడానికి గతివారంలో చంద్రగోళం మీద దించిన దానికంటె మరింత స్పష్టంగా అంతరిక్షంలో ప్రయాణం చేయించడానికి తగిన యంత్రశాలలనీ వుంటుందని కూడా ఆయన అన్నాడు. దీని భరితాన్ని బట్టిమాచి కప్పుడు చంద్రగోళం మీదికి ఇరవై టన్నుల రాకెట్లను పంపడం అసంభవం కాదని కూడా వివరించాడట. లూనిక్ కంటె బరువుకలిగిన రాకెట్లను అంతరిక్షంలోకి పంపడం సాంకేతికంగా సోవియట్ రష్యాకు సాధ్యపడినట్లుగా చెప్పుకొంటారు.

చంద్రగోళంలో దించిన రాకెట్‌లోని కింది సాంకేతిక విషయాలను కూడా శ్రీ ఫెడిరోవ్ వివరించారు.

ఈ రాకెట్‌ను నడపడానికి భూమి మీదనే, మనుష్యులు లేకుండా నడపడానికి తగిన యంత్రాలయం ఏర్పాటు; చంద్రుని ఉపరితలంనుంచి దూరం కొలవడానికి ఒక యంత్రం చంద్రుని ఆకర్షణ శక్తిని కొలవడానికి మరొక యంత్రం అదనంగా ఈ రాకెట్‌లో అమర్చడం చంద్రగోళం మీద దిగే సమయానికి దీని వేగం చాలా తక్కువగా వుండడం; చంద్రునిచుట్టు వాయువు లేనందున ఆ వేగాన్ని మరింతగా తగ్గించడానికి పేరాచూట్లను వినియోగించడం సాధ్యపడలేదు, రాకెట్ వేగం తగ్గాలంటే దానిలో పంపవలసిన ఇంధనం ఇంకా హెచ్చుగా వుండాలి. కనక రాకెట్ చంద్రగోళం మీద సెమ్మదిగా దిగడానికి సంబంధించిన సమస్యలలో పరిష్కారం కావలసినవి ఇంకా వున్నాయి.

భూమండలం చుట్టూవున్న వివిధ ఆకర్షణ శక్తుల ప్రమాదాన్ని ప్రత్యేకమైన ఏర్పాట్లతో తప్పించవచ్చు ఉల్కల ఆణువులతో రాగల ఘర్షణ కూడా రాకెట్‌కు హెచ్చుగా వుండదు.

అంతరిక్ష పరిశోధనలో భూమికి చంద్రునికి మధ్యవున్న ప్రాంతాలు సమస్యలు, దీనిలో మానవుని ప్రయాణానికి అనువుగా చేయదగిన ఏర్పాట్లు మాత్రమే ప్రధానంగా వున్నాయని శ్రీ ఫెడిరోవ్ వివరించారు. ఇందుకుగాను ఉపగ్రహాలను, రాకెట్లను ఇంకా పంపిస్తూ వుండగలరని సూచించారు.

ఒక రాకెట్‌ను సరాసరిని చంద్రగోళం మీదకు ప్రయోగించడం కంటే చంద్రునిచుట్టూ ప్రదక్షిణం చేయడానికి పంపడం చాలా సులభమని కూడా సోవియట్ శాస్త్రజ్ఞుల వివరించాడు.

ప్రదక్షిణం చేయడంలో పెక్కు ప్రయాణ కేంద్రాలకు అవకాశం వుంటుందని, సరాసరిని దించడానికి ఒకే కేంద్రం వుంటుందని అంటూ రాకెట్ సరాసరి చంద్రునిమీద 'దభా'లున పడిపోవడం కాక అది నెమ్మదిగా అక్కడ దిగి, వెనకకు తిరిగి రావడమెలా గన్నదే ఇప్పటి ప్రధానమైన పరిశీలనాంశంగా వుందన్నారు. ఇందుకు నిరంతర కృషి, పరిశోధన జరిగితే, చంద్రగోళానికి మానవుని ప్రయాణం అనుకున్న దానికంటె ముందుగానే సాధ్యపడగలదనే ఆశాభావం ప్రకటించారు.

కావలెను

ఆకర్షణీయమైన సమూనాలలో ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయడంకు కమీషన్‌పై ఏజెంట్లు కావాలి. వివరాలకు వ్రాయండి: Ajanta Art Calendar Mfg. Co., P. B. No. 255, Madras.1.

పెద్దపనుపుల హత్యా నేరం

హైకోర్టులో కూడా ముద్దాయిల శిక్షలు ఖాయం

["ఆంధ్రపత్రిక" ప్రతినిధి]

హైదరాబాదు, సెప్టెంబరు 19:— జమ్మలమడుగు తాలూకా పెద్దపనుపుల గ్రామస్థుడు నెన్నలూరి కాళిరెడ్డిని గిగుడు జనవరి 18 న బరిశెలతో పొడిచి హత్యచేసిన నేరంనకు కె. మహానందిరెడ్డి, గంపా నారాయణరెడ్డి, బి. బోటిరెడ్డి, బి. కొండారెడ్డి అను కడప సెషన్సు జడ్జి విధించిన విజేళ్ళ శిక్షను శిక్షను ఖాయపరుస్తూ హైకోర్టు న్యాయమూర్తులు శ్రీ మనోహర ప్రసాద్, శ్రీ శ్రీనివాసాచారిగారలు నేడు తీర్పు నిచ్చారు.

గ్రామపంచాయతీ ముందు, అసలు మహానందిరెడ్డికీ, కాళిరెడ్డికీవున్న తగవు పరిశీలనలో ఉన్నదట. ఒకసారి సమావేశం జరిగినప్పుడు కాళిరెడ్డి "కాలు విరగతొక్కానని" మహానందిరెడ్డిని బెదరించాడట. "తిన్న... మా ద్దా... నన్ను తిన్ని నువ్వు భరించగలవా?" అని మహానందిరెడ్డి తిరుగు సమాధానమిచ్చాడు.

వెంటనే కాళిరెడ్డి తిన్నిచూపించాడు. మహానందిరెడ్డి సమావేశంనుంచి వెళ్ళిపోయాడు. సమావేశం వాయిదా పడింది.

జనవరి 18 న పొలంలో కాళిరెడ్డి మరికొందరు పనిచేస్తూండగా ముద్దాయిలు నలుగురు బరిశెలతో వారిమీద దాడిచేశారు. కాళిరెడ్డిని పొడిచారు. అతను చనిపోయాడు.

ముద్దాయిలకు కాళిరెడ్డినిచంపాలన్న ఉద్దేశం వున్నట్లు లోచకపోయినా, తమ చర్యలయూలంగా అతను బహుశః చనిపోతాడని వారికి తెలుసని సెషన్సు జడ్జి అభిప్రాయపడి శిక్షవిధించాగు.

ముద్దాయిలు అప్పీలు చేసుకోగా హైకోర్టులో శిక్ష ఖాయమైంది.

కరాచీవద్ద నూనెశుద్ధి కర్మాగారం

కరాచీ, సెప్టెంబరు 18: ఈ సమీపంలో నూనెశుద్ధి కర్మాగారం నిర్మించేందుకు బర్మా ఆయిల్, కాల్టెక్స్, షెల్, స్టాండర్డ్ వాక్యూమ్ నూనె కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు పాకిస్తాన్ ప్రభుత్వం ఈ వేళ ప్రకటించింది.

కర్మాగారం నిర్మాణానికి రు 15 కోట్లు ఖర్చు కాగలదని అంచనా వేశారనీ, ప్రారంభ దశలలో సంవత్సరానికి 15 లక్షలు టన్నుల ముడి చమురును ఇక్కడ శుద్ధిచేయటం జరుగుతుందని పాకిస్తాన్ మంత్రివర్గ సభ్యుడు శ్రీ అబ్దుల్ ఖానీమ్ పత్రికా విలేఖరులకు తెల్పారు.

చైనా పట్ల భారత ప్రభుత్వవైఖరి మారాలి

భారతీయ జనసంఘం కార్యవర్గ తీర్మానం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20: 'చైనాదు రాక్రమణ' దృష్ట్యా ఆదేశంపట్ల భారత ప్రభుత్వ విధానం మారాలనీ, 'మరింత వాస్తవిక దృక్పథం'తో యుద్ధాలను ఆధారంగా గల విధానం కూడాండాలనీ భారతీయ జనసంఘ కార్యవర్గం నిడోక తీర్మానం చేసింది.

ఒక కరపత్రాన్ని పెట్టి, అలోగా 'ఆక్రమించిన ప్రదేశాలనుంచి వెళ్ళిపోవాలని చైనాకు చెప్పాలనీ, వారు ఆక్రమణ చేయకపోతే ఆక్రమణకు 'విముక్తి'కలిగించటానికి సకలచర్యలూ తీసుకోవాలని ఆతీర్మానంలో సూచించారు.

ఈ తీర్మానిద్దు సంతతినీ చైన్యాధీనంచేసి, ఆ ప్రాంతంలో రాకపోకల సౌకర్యాలూ, వార్తాప్రసార సదుపాయాలూ ఎక్కువచేయటానికి పూనుకోవాలని కూడా ఆ తీర్మానంలో కోరారు.

చైనాసేనల సరిహద్దు అతిక్రమణల విషయంలో భారత కమ్యూనిస్టు పార్టీ వారి వైఖరిని విమర్శిస్తూ, ఈ పార్టీవారి కార్యకలాపాలను ప్రజలూ, ప్రభుత్వమూ కూడా జాగ్రత్తగా గమనిస్తూవుండాలని, బహుశ తనుంచి ప్రమాదభయం కలిగినప్పుడు దేశంలో ఈ పార్టీ వారివిద్రోహచర్యలనుకు పేక్షించటానికి వీలులేదనీ యీ కార్యవర్గం హెచ్చరించింది.

దండయాత్ర

లోహియా భావం

అహ్మదాబాద్, సెప్టెంబరు 20: చైనా భారతదేశంపై 'కచ్చితంగా దండయాత్ర' జరిపిందని, దాదాపు వెయ్యి చదరపుమైళ్ళ భారతి భూభాగము ఇప్పుడు చైనాసేనల ఆక్రమణలో వున్నదనీ శ్రీ రామమనోహర్ లోహియా ఇవ్వాళ ఇక్కడ అన్నారు.

ఈ ఆక్రమణ వ్యవహారం, కనీసం లడాక్‌లో నయినా, రెండు మూడేళ్ళనుంచి సాగుతున్నటు స్పష్టం అయిందని ఆయన అన్నారు.

చైనా భారతదేశాలకు పెద్ద సంఘర్షణ సంభవించేటట్లయితే మీ పార్టీ ప్రభుత్వానికి నోడ్డడుతుందా అని అడుగగా, తాము చేయుగలిగిం దల్లా ప్రజలు మనోనిబ్బరాన్ని కోల్పోకుండ చేయటమేనని శ్రీలోహియా అన్నారు.

మెక్ మాహన్ రేఖ అనేది సామ్రాజ్యవాదులు గీసినట్టిది అనే విషయంలో కొంతవరకూ తాము చైనావారితో ఏకీభవిస్తామని, ఆ పేరే ఆ సంతతిని బుజువు చేస్తున్నదని ఆయన అన్నారు.

జాతీయ స్వాతంత్ర్యం, మానవుని ఔన్నత్యం మొదలగునవి అధారంగా ప్రపంచ పటాలను మళ్ళీ తియాగు చేసేటట్లయితే టిబెట్టు స్వతంత్ర రాజ్యముగా ఉంటుందనీ, లేదా రెండవ పక్షంలో మానవ పరోపకారం పశ్చిమ టిబెట్టు చైనాకంటే భారతదేశానికి ఎక్కువ సన్నిహితమైవుంటుందనీ టిబెట్టు భాషా, లిపీ, మతమూ ఒక కుటుంబానికి చెందినవనీ శ్రీ లోహియా అన్నారు.

శ్రీ లోహియా ఇంకొక చోట మాట్లాడుతూ, భారత ప్రభుత్వం సరిహద్దులను రక్షించలేకపోయిందన్నారు. దేశంలో ఒక్క అంగుళం మేరకైనా సరే అన్యాక్రాంతంకా నిచ్చిన ప్రభుత్వానికి అధికారంలో వుండే హక్కు లేదని ఆయన అన్నారు. ప్రధాని నెహ్రూ తమ విదేశాంగ విధానం విఫలమయిందని ఒప్పుకోవటానికి బదులు చైనావారు ఆక్రమించిన ప్రాంతం ఊసర క్షేత్రమైన పర్వతప్రాంతమని తేలికచేసి చెబుతున్నారని శ్రీ లోహియా విమర్శించారు.

కమ్యూనిస్టు దేశాలు దురాక్రమణ చేయవట

బొంబాయి, సెప్టెంబర్ 20: చైనా భారతదేశంపై దురాక్రమణ జరపలేదనీ అసలు కమ్యూనిస్టు దేశమేదీ కూడా అటువంటి పని చేయదనీ శ్రీ ఎస్. ఎ. డాంగే ఇవ్వాళ ఇక్కడొక చోట ఉపన్యసిస్తూ అన్నారు.

సరిహద్దు పరిస్థితి విషయంలో భారత దేశ వైఖరిని ప్రధాని స్పష్టంగా తెలియచేశారనీ, భారత చైనాల మధ్య సరిహద్దు తిగాదా ఏది వచ్చినా దానిని పరస్పర సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకోవచ్చునని కమ్యూనిస్టు పార్టీ నమ్మకమని శ్రీ డాంగే అన్నారు.

25 గ్రామాలలో పంటచేలకు నష్టం

రాజమండ్రి, సెప్టెంబరు 16: గోదావరి వరదవల్ల రాజమండ్రి తాలూకాలోని 25 గ్రామాలలో సుమారు 25 వేల గ్రామాలలో పంట నష్టమైనది కనుక రైతులకు శిస్తు మినహాయింపు సౌకర్యం ఇవ్వడం అవసరమని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికి శాసన సభ్యుడు శ్రీ బత్తిన సుబ్బారావు విజ్ఞప్తి చేశారు. ప్రమాద సమయాలలో ఇతర ప్రాంతాలకు వార్తలు తెలియజేసేందుకు ములకల్లంక, బుర్రంపేట, కూనవరం, పేతాపురం మునగాల, మునికూడలి గ్రామాలకు వైర్‌లెస్ సౌకర్యం యేర్పాటు చేయించవలసినదిగానూ, విరదవల్ల నష్టపడినవారికి తగు సహాయం చేయించవలసినదిగా కూడా విజ్ఞప్తిలో కోరారు.

దక్షిణ కొరియాలో తుఫాను బీభత్సం

175 మంది మృతి: 195 మందికి గాయాలు

సోల్, సెప్టెంబరు 18: దక్షిణ కొరియాలో నిన్న వచ్చిన తుఫాను మూలంగా 175 మంది మరణించారనీ, 195 మందికి గాయాలు తగిలాయనీ, మరో 173 మంది ఆచూకీ తెలియటం లేదనీ, ఈ వేళ రాత్రి దక్షిణ కొరియా జాతీయ పోలీసుశాఖ ప్రకటించింది.

ఈ తుఫానువల్ల అనేక రహదారులు, ఇళ్ళు, చేలు పట్టటానికి వెళ్లే పడవలు నాశనమై పోయాయి.

సైనిక స్థావరాలకు సుమారు 10 లక్షలు డాలర్లు విలువచేసే నష్టం సంభవించినదని అమెరికా అధికారులు ఈ వేళ తెల్పారు.

దక్షిణ జపాన్‌లోని కమూలో కూడా ఈ తుఫానువల్ల నష్టం కలిగింది. ఇక్కడ 15 మంది మరణించారనీ, 108 మంది గాయపడ్డారనీ, 33 మంది ఆచూకీ తెలియటం లేదని టోకియోలో తెలిసింది.

కేరళ భూసంబంధాల బిల్లు

ఆమోదాన్ని నిలిపి ఉంచాలని రాష్ట్రపతికి అభ్యర్థన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19: కేరళ భూసంబంధాల బిల్లుకు ప్రస్తుత రూపంలో ఆమోదం ఇవ్వకుండా నిలిపి ఉంచాలని కోరుతూ, కేరళ భూభాగం దుల సంఘ ప్రతినిధివర్గం వారు నేడు రాష్ట్రపతికి ఒక వినతిపత్రాన్ని సమర్పించారు.

వెనుకటి కమ్యూనిస్టు ప్రభుత్వంచే తీసుకొని రాబడిన ఈ బిల్లు, ప్రణాళిక సంఘం సిఫారసులను తృణీకరించటం మాత్రమే కాకుండా వాటికి వ్యతిరేకంగాకూడా ఉన్నదని వీరి పత్రంలో పేర్కొన్నారు.

కేరళ దేవాలయ ధర్మకర్తల మహాసభ తాలూకు ప్రతినిధివర్గం వారు కూడా కేంద్రమంత్రులు పండితపంత్, శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ వి. టి. కృష్ణమాచారిగార్లను కలుసుకొని, ఈ బిల్లును గనుక అమలు జరిపితే కేరళ రాష్ట్రంలోని వేలకొలది దేవాలయాలు తిదితర మత సంస్థలను పూర్తిగా మూసివేయవలసి వస్తుందని తెలియజేశారు.

TB/G/157

10 పిండ్ల నుండి ప్రసిద్ధిగాంచినది.
అందరు శెమిస్టులవద్దను అంగీకృతులు కొరకును
భాట్లీవాలా ఎగ్ విత్రా
మరియు మాత్రలు.
చలిజ్వరము ఇన్ ఫ్లుయెంజా అన్ని జ్వరములకు
Dr. H. L. Batliwalla Sons & Co.,
93-B, Portugeese Church Street, Dadar, Bombay-28.

పంపు సమూనాలలో ముందడుగు

జ్యోతి



సెంట్రిఫ్యూగల్ పంపులు

ఒకటి పాత్ర, ఒకటి ప్రేములో పంపు, మెదారు ఇమిడియున్నవి - పూర్తిగా మూయబడిన హెదాదుగలవి - ప్రత్యేక బ్యాలెన్సింగ్ పొకర్యలుగలవి - కాదు అవకాశమే లేక స్క్రూంగుతో పనిచేయు సిద్ధంగలవి - స్థిరపేటగాని, పేడిపెంచుటకుగాని అతి సులభమైనవి - వ్యవసాయపు సరియు ఉత్పత్తి యంత్రాలు అదర్శప్రాయంగా ఉపయోగపడుటకు లి. లో మీడియం, హైపొనెటిలు గలిగి, 210 అడుగుల ఎత్తువరకు కొనిపో గలిగినవట్టి.

ఏజంటులు:
ఈసన్ ఇంజినీయరింగ్ కంపెనీ లిమిటెడ్,
5-7, సెకండ్ లైన్ బీచ్, మదరాసు-1.

డిస్ట్రిబ్యూటర్లు: మెసర్సు ఆర్ హరివసాదరావు & సన్సు.
బందరు రోడ్డు, విజయవాడ - 2.

"మీరు పిరిపిగా ఎంచుకోటానికి వీలుగా, మిత్రమా,

మహాళయుడున్నూ ఒక స్నేహితుడున్నూ దుకాణాలను సందర్శిస్తారు.

బ్రూక్ బాండ్ టీ యొక్క వేర్వేరు బ్లెండ్లు పది ఉన్నవి"



ఎజంగానా, మహాశయా! అసలు ...
ఉందని నేననుకోను.

మిత్రమా, మనుష్యుల రుచులు ఎంతబేదంగా ఉండగలవో, మీరాశ్చర్య పడతారు. ప్రతివారిని తృప్తి పరచడానికిన్నీ— అందరూ కొనుక్కోటానికి వీలుగానూ—బ్రూక్ బాండ్ వారు పది వేర్వేరు టీ బ్లెండ్లను అమ్మకం చేస్తారు. అందులో ఆకులతో చేసినవి ఆరు, గుండతో చేసినవి నాలుగు.

టిగుండా? ఏమి గమ్మత్తు పేరండీ!

మీకు గమ్మత్తుగా ఉండవచ్చు. కాని, ఆ పేరు సూచించినట్లుగానే, ఈటీ ఉడికితే ఎగిరిపోయే మామూలు గుండలాగే బహు తేలికైన చిన్నచిన్న ఆకుల ముక్కలన్నమాట. అసలు, టీ గుండ సాధారణంగా చాలా ఖరీదైనది—కొన్ని సమయాల్లో ఆకులతో చేసినదానికంటె దీనిధరే హెచ్చు.

మహాళయా, గుండకున్నూ ఆకుల టీలకున్నూ
భేదమేమిటో కొంచెం చెప్పండి.

ఆహా! ఆ ప్రశ్నకు ఘంటల తరబడి సమాధానం చెప్పటానికి నిపుణులు సరదాపడతారు. కాని, నేను మీరు తెలిసికోవాల్సిన ముఖ్య భేదమేమిటంటే. టీ ఆకులకన్నా టీ గుండతో తక్కువ కాలంలో టీని తయారు చేయవచ్చు. టీ గుండమీద మరిగే నీరు పోయగానే, ద్రావకం తయారై, వెంటనే త్రాగటానికి వీలవుతుంది. టీ ఆకులతో అలాకాక, అయిదు నిముషాలవరకు ఉంచితేనేగాని త్రాగటానికి పనికిరాదు. గుండకంటె ఆకులతో అతి నున్నితమైన సువాసన మాత్రం ఏర్పడుతుంది.

అయితె, బ్రూక్‌బాండ్ వారు నాలుగు రకాల టీ
గుండను ఎందుకు తయారుచేస్తారు?

వారి వాడుకదార్లు ఎంతో ఎంచేవారు కాబట్టే! ఆకులైనా గుండ అయినా, ప్రతి టీ యొక్క ప్రత్యేక స్వభావసిద్ధ గుణములు కొంతమందిని మాత్రం తృప్తి పరుస్తవి, కానీ, అందరినీ కాదు. ఉదాహరణకు, బ్రూక్‌బాండ్ వారి స్పెషలు హోటలు బ్లెండు హోటళ్లలోను, రెస్టారెంట్లలోను బహు ప్రీతికరమైనది. 'కోరా' యున్నూ, 'ఏ-1 దస్తు'న్నూ దేశమంతటా యిళ్లల్లో వాడుక పదములు. కాని, ఈ మూడు గూడా టీ గుండలే.

మనుష్యుల రుచులు లెఖ్ఖలేనన్ని ఉన్నమాట నిజమేకాని,
ప్రతి ఒక్కరినీ ఏమిచ్చి సంతోషపెట్టాలో బ్రూక్‌బాండ్ వారికి
పరైన భావనాశక్తి ఉన్నట్లున్నది.

బ్రూక్ బాండ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్



BB 316

గంటల పంచాంగం

విశ్వావసునామసం॥ భాద్రపద బ॥ షష్ఠి 1959 సం॥ సెప్టెంబరు 23 బుధవారం బు॥ షష్ఠి 16-22 రోహిణి రా 2-25 వర్జ్యం 17-25 ల 19-13 కు.

బ॥ సప్తమి సెప్టెంబరు 24 గురువారం సు॥ సప్తమి 18 46 మృగశిర రా॥ 7-14 వర్జ్యం 20-40 ల 22-27 కు.

ఆంధ్రపత్రిక

ఉరులేయని యొసరించిన
వరవర యుత్రియము తన మువంబున కగు రా
జొత్తులకు నవి పీయుకునికి
కరాయణము వరమదర; వక్షముల కెల్లన్
(మహాభారతము)

విశ్వావసు సం॥ భాద్రపద బ॥ షష్ఠి
బుధ వారం

చక్కెర కొటకం

దేశం అభివృద్ధి చెందుతూ పరిశ్రమలు అధికమై ఉత్పత్తి పెరుగుతున్నప్పటికీ ధరలు అధికంకావడం, ప్రజలకు మార్కెట్‌లో సరుకు కన్పించక పోవడం పరిపాటి అయిపోయింది. ముఖ్యంగా నిత్యజీవితావసర వస్తువుల విషయంలో ఈ స్థితి ఏర్పడడం చూస్తుంటే ఆశ్చర్యమూ వేస్తుంది, విచారమూ కల్గుతుంది. ప్రస్తుతం బియ్యం ధర, పంచదార ధర పెరిగిపోతున్నవి. కంట్రోలు ధరలకు బజారు ధరలకు ఎక్కడా సంబంధమే వుండడంలేదు. బియ్యం ఏదో ఒక ధరకు దొరికే అవకాశం వున్నప్పటికీ, అడపాదడపా పంచదార మాత్రం మార్కెటులో మటుమాయం అవుతుంటుంది. ఇది చాలా విచిత్రమైన పరిస్థితి.

రెండో ప్రణాళికలో చక్కెర ఉత్పత్తి 25 లక్షల టన్నులు లక్ష్యంగా ఏర్పాటుచేశారు. 1956-57 నాటికే దేశంలో మిల్లులు 20 లక్షల 29 వేల టన్నుల పంచదార ఉత్పత్తి చేస్తుండేవి. ఆతర్వాత దాదాపు 10 కొత్తమిల్లులు ఏర్పడినవి; వున్న మిల్లుల్లో ఉత్పత్తి పెంచేందుకు నన్నాహాలు చేశారు. కాని ఆ మరుసంవత్సరం ఉత్పత్తి 19 లక్షల 78 వేల టన్నులకు పడిపోయింది. ఈ సంవత్సరం ఉత్పత్తి ఎంతో ఇంకా తెలియదు. కాని దేశానికి 20 లక్షల టన్నుల చక్కెర అవసరమని కేంద్ర ఆహారమంత్రి శ్రీ పాటిల్ చెబుతున్నారు. అంతేగాక పంచదార వాడకం అధికం అయిందనికూడా వారు పేర్కొంటున్నారు. ప్రణాళికలో నిర్వచించిన లక్ష్యం దామాషాను 1957-58 నాటికి 19 లక్షల టన్నుల పైచిలుకు పంచదార ఉత్పత్తి అయిందంటే ఉత్పత్తి కార్యక్రమంలో ఎంత మాత్రం లోపంలేదనే అర్థం చేసుకోవలసి వస్తున్నది. ఇక వున్నలోపం అల్లా పంచదార వాడకం పెరుగుదల విషయమై ప్రణాళికా నిర్ణేతలు సరిగా అంచనాలు వేయలేకపోవడమే నని ఇప్పటి సరుకు కొటకాన్నిబట్టి విశదమవుతున్నది. ప్రజల అవసరాల విషయంలో పైవారికి తేలికభావం లేకపోతే ఇటువంటి కొటకాలకు లోను కావలసిన అవసరం దేశానికి ఎంతమాత్రం కల్గదు.

ఇది ఇలావుండగా పంచదారను వర్తకులు దాస్తున్నందువల్లనే దక్షిణదేశంలో కొటకం ఏర్పడిందని ఉప ఆహారమంత్రి శ్రీ ఏ. ఎం. థామస్ పార్లమెంటులో ఆమధ్య వాదించారు. అది వారు విషయం తెలియకచేసిన విమర్శ అయినా అయివుండాలి, లేదా ప్రభుత్వం చక్కెర ఉత్పత్తిపై ప్రకటిస్తున్న లెక్కలైనా తప్పు అయివుండాలి. దక్షిణాదినవున్న నాల్గు రాష్ట్రాలకు 2 లక్షల 75 వేల టన్నుల పంచదార సరిపోతుందనుకోవడంకూడా ఒకవిధంగా పొరపాటే. మొత్తం 19 లక్షల టన్నుల పంచదారలోను 50 వేల టన్నులు ఎగుమతిచేయగా మిగిలిన 18½ లక్షల టన్నులలో 2లక్షల టన్నులతో సరిపెట్టుకోవలసిందని దక్షిణాదిరాష్ట్రాలను కోరడం అంతమేరకే సరుకు విడుదలచేయడం-వీటిబట్టిచూస్తే అధికారులకు దక్షిణాది ప్రజల అవసరాలు ఏమిటో అసలు తెలియడం లేదనే అనుకోవలసి వస్తున్నది. తక్కువసరుకు విడుదల అవుతున్నందువల్ల ధరలు పెరగడమేగాక ఈ నాల్గు రాష్ట్రాలలోనూ చక్కెర పంపిణీ అస్వవ్యస్తంగా తయారవుతున్నదని వేరే చెప్పనవసరంలేదు.

రాష్ట్ర రాజధాని హైదరాబాదునే ఒక ఉదాహరణగా తీసుకుందాము. అక్కడ పంచదారధర నేరు 1 కి॥కు 1-06 నయాపైసలుగా నిర్ణయించారు. చుట్టుప్రక్కల రాష్ట్రాలలో సరుకు తక్కువలయి ధరలు పెరిగేసరికి హైదరాబాదు మార్కెట్‌లో ధరలు పెరిగి సరుకు మాయమై పరిసర రాష్ట్రాలకు రహస్యంగా రవాణా కావడం మొదలుపెట్టింది. రాష్ట్రాల అవసరాలు సరిగా తెలియకుండా చక్కెర కోటాలు నిర్ణయిస్తే పరిస్థితులు ఈ విధంగానే తయారవుతవి.

పంచదార సరఫరా విషయంలో ఉత్తరాది దక్షిణాది అని భేదాలు పెట్టడంవల్లకూడా ఈ ఇబ్బందులు ఏర్పడుతున్న వేమోననిపిస్తున్నది. ఇబ్బందులకు ఇంకోకారణం పూర్వపు వాడకాన్నిబట్టి కొత్తకోటాలు నిర్ణయిస్తూ వుండడం; పంచదార వంటి సరుకు విషయంలో వాడకం ఒక నెలలో వున్నదానికంటే మరోనెలలోనూ, ఒక సంవత్సరంలో వున్నదానికంటే మరో సంవత్సరంలోనూ అధికం అవుతూ వుంటుంది. ఆప్రకారం అంచనాలు వేసుకోవాలి. అట్లా వెయ్యనందువల్లనే దక్షిణాది పంచదార మిల్లుల సంఘంవారు జూన్‌లోవేసిన అంచనాను ఆతర్వాత వెంటనే మార్చుకోవలసివచ్చింది. అంతేగాక ఉత్తర ప్రదేశ్ నుంచి పంచదారను దక్షిణప్రాంతాలకుకూడా విడుదలచేయవలసిందని కోరవలసి వచ్చింది.

చక్కెర ఉత్పత్తి పెరిగినా వాడకం పెరిగినందువల్ల ప్రభుత్వం లెక్కలప్రకారమే దేశంలో సరుకు 5% కొరత ఏర్పడుతున్నది. ఈ కొరతను తట్టుకోడానికి వాడకాన్ని తగ్గిస్తే సరిపోతుందని అప్పుడు ధరలుకూడా తగ్గుతవనీ ప్రజాతత్త్వం, వ్యాపార లక్షణం తెలిసినవాళ్ళెవరూ అనరు. ఇక ఇప్పుడు ఏమిచేస్తే బాగుంటుందన్నదే ప్రశ్న. పంచదార సరఫరా విషయంలో ఉత్తర,దక్షిణ భారత భేదాలకు స్వస్తిచెప్పి దేశం అంతటినీ ఒకే ప్రాంతంగా భావించి సరుకు విడుదలచేస్తే ఈ పరిస్థితి కొంతవరకు సర్దుబాటు అవుతుంది. అంతేగాక విదేశాలకు చెయ్యదలచుకున్న ఎగుమతులనుకూడా ఈ సంవత్సరం తగ్గించుకొనడం మంచిది. కేంద్ర ఆహారమంత్రి ఈవిషయమైఆలోచించి పంచదార కరువు తొలగించగలరనే ఆశిస్తున్నాము.

50 లక్షల టన్నుల ధాన్యాలు నిల్వచేయాలని ప్రభుత్వ నిర్ణయం

ధరలు అదుపుచేయడానికి చర్య: శ్రీ పాటిల్ వివరణ

మద్రాసు, సెప్టెంబరు 21: ఆహారధాన్యముల ధరలను నిలకడగా వుంచే నిమిత్తం అవసరమైనప్పుడు కొరత ప్రాంతాలకు సరఫరా చేసేందుకుగాను 50 లక్షల టన్నుల ఆహారధాన్యములను నిలవచేయదలచినట్లు కేంద్ర ఆహారమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ఇవాళ సూచించారు.

ఉత్పత్తి పంపిణీలమధ్య అంతరం ఎక్కువగావుందనీ, ప్రజలలో ఏర్పడిన భయాందోళనను తొలగించటం అవసరం అని కేంద్రమంత్రి చెప్పారు. ఆహార సమస్య జాతీయ సమస్య అనీ, అందువలన జాతి అంతా కలిసి పరిష్కరించుకోవాలని అన్నారు.

ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరోలో పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో భారతదేశంలో ఆహారసమస్యమై ఆందోళన చెందనవసరం లేదనీ, కొవలసినంత ఆహారధాన్యాలు పంచదార నిల్వవున్నాయన్నారు. పంపిణీ విధానంలో లోపం వున్నట్లు కనిపిస్తుంది. ఈ లోపాన్ని తీసివేస్తే అంతా సర్దుబాటు అవుతుంది. పంచదారవాడకం ఎక్కువ అవటం శుభసూచకం. ప్రజల జీవన ప్రమాణం పెరుగుదలకు ఇది నిదర్శనము. నిరుడు దాదాపు 20 లక్షల టన్నుల పంచదార వినియోగమైంది. ఉత్పత్తి 19 లక్షల టన్నుల పైచిలుకు వుంది. పంచదార వాడకం సాలీనా 75000 టన్నులు పెరుగుతోంది. జనాభా పెరుగుదల, ప్రజల తిండిఅలవాట్లలో మార్పు ఇందుకు కారణం కావచ్చును" అని శ్రీ పాటిల్ అన్నారు.

జనాభా వృద్ధి

కేంద్ర ఆహారమంత్రి ఇంకా ఇల్లా చెప్పారు: "జనాభా, ఆహారఉత్పత్తి పోటీపడి పెరుగుతున్నాయి. జనాభా సంవత్సరానికి 1.8 నుండి 2% పెరుగుతూ వుంటే ఆహారోత్పత్తి అంతకంటె ఎక్కువగా 5% వరకుకూడా పెరుగుతోంది. 1650 నుండి 1850 వరకు 200 ఏళ్లలో ప్రపంచం జనాభా రెండింతలయింది. 1850 తరువాత జనాభా రెట్టింపు అవటానికి 100 సంవత్సరాలే పట్టింది. ఈ లెఖను 1950 సంవత్సరం జనాభా 50 ఏళ్ళలో నే రెట్టింపు కావచ్చును. జనాభా పెరుగుదలకు అనుగుణముగా ఆహారోత్పత్తి పెరుగటం కూడా అవసరం. అదొక పెద్దసమస్య.

బొంబాయి రాష్ట్రంకూడా కలిసిన దక్షిణ భారతదేశంలో మరికొన్ని పంచదార ఫాక్టరీలను ఏర్పాటు చేయాలని ప్రణాళికా సంఘం వారు యోచిస్తున్నారు. మిగిలిన ద్వితీయ ప్రణాళికా కాలంలోను, తృతీయ ప్రణాళికా కాలంలోనూ ఎరువుల కర్మాగారాలను ఎక్కువ చేయాలని కూడా ఆలోచిస్తున్నాం.

సంపిణీ విధానం చాలా క్లిష్టమైంది. ఈ సంధి సమయంలో లోపాలువుండకతప్పదు. మనం అంగుళం తగిన జాగ్రత్తలు తీసుకోవలసి వుంది. 50 లక్షల టన్నుల ఆహారధాన్యాలను 2½ లక్షల టన్నుల పంచదారను నిల్వచేసి వుంచుకోవాలి. చేతిలో సరుకువుంటే అవసరమైనప్పుడు ఎక్కడికి పడితే అక్కడికి పంపి ధరలను నిలకడగా వుంచవచ్చును. ఆత్మవిశ్వాసం లోపం, భయం పంపిణీ విధానంలోని లోపాలకు ప్రధాన కారణము. ఈ రెంటినీముందు తొలగించాలి. చిన్న, పెద్ద పంపకందార్లు అందరూ కలిసి పనిచేస్తే అయిదేళ్లలో ఆహార సమస్యను పరిష్కరించవచ్చును.

ధరల పెరుగుదలను చూచి ఆందోళన చెందనవసరంలేదు. అభివృద్ధి అయ్యే కాలంలో ధరల పెరుగుదల వుండకతప్పదు. మొత్తం మీద దేశంలో ఈ ఏడు పైర్లు బాగానే వున్నాయి. మద్రాసులో పరిస్థితి నిరుటికంటె మేరుగుగా వుంది. దేశంలో చాలినంత పందదార వుంది.

ధరల పెరుగుదలను అరికట్టుటకు కొంతకాలం తీసుకుంటుంది. అమ్మకానికి మిగిలే ధాన్యంలో కొంత తిండి అవసరాలకు అట్టిపెట్టుకోవటంలో రైతుల తప్పు ఏమీలేదు. చెయిట ఒప్పి పండించినవారికి ఆదాయం వుంది. మీరు సంవత్సరం పంట బాగా వుంటే ఆ నిల్వలు బయటకురాక తప్పదు.

భయం ఎల్లా నివ్వచేయదలచారని అడుగగా అమెరికా, బర్మా తాయిలాండ్ లాంటి దేశాలనుండి తెప్పిస్తామన్నారు. అమెరికాలో. వారికి కావలసినదానికంటే ఎక్కువగా పండిస్తారు: అందువలన ఆహారధాన్యాలను మనదేశంలో కొంత వారి కొతాను నిల్వచేయవలసిందిగా అమెరికాను అడుగదలచాను. అంతేగాక మనకు పనికి వచ్చే బియ్యాన్ని వుత్పత్తి చేయవలసిందిగా కూడా అమెరికాను కోరదలచాను.

ఇప్పుడు ఏర్పడిన ఎడ్డడి అంతా కృత్రిమమైనది. దేశంలో 8 నుండి 8 లక్షల మంది ఆహార వ్యాపారస్థులు వున్నారు. వారుకూడా మనసంఘంలో భాగం వారిని అణగద్రొక్కలేం. కాని వారిని సక్రమమైన దారిలో పెట్టి సంఘానికి ఉపయోగపడేటట్లు చేయాలి అని శ్రీ పాటిల్ అన్నారు.

దక్షిణ ఆహార మండలమును విడగొట్టాలని మద్రాసు ప్రభుత్వం వారి సూచన ఇంకా ఆలోచనలో నే వుందని అయితే ఆహార మండలములు సాధ్యమైనంతి పెద్దవిగా వుండటం తమ అభిమతమనీ శ్రీ పాటిల్ చెప్పారు.

ధాన్య సేకరణ, కంట్రోళ్లు వలన రైతులకు చాలా ఇబ్బందులు వున్నాయని కేంద్ర ఆహార మంత్రి అన్నారు. ప్రభుత్వ వ్యాపారం ఒక సాధనం తప్ప లక్ష్యంగాదనీ, జాతీయ అభివృద్ధి పండలి ఆహార విధానంగూర్చి నిర్ణయాలేమీ చేయలేదని తెలియజేశారు.

బెంగాల్ శాసన సభలో ముష్టియుద్ధం

(1 వ పేజీ తరువాయి)

నికి చెప్పమాపించారు. దానితో ఆయన 'బజట వరండాలోకిరా నీ పంగతి చెబుతాను' అని సవాల్ విసిరారు. ఇద్దరూ గబగబా వరండాలోకి వెళ్ళి, కలియబడి, కొట్టుకొన్నారు. మిగతావాళ్ళు పరుగెత్తి వాళ్ళిద్దరినీ విడదీశారు.

విరామ తీర్మానాల ప్రస్తావన

ఇటీవలి అల్లరులను గురించి తాము ప్రతిపాదించదలిచిన తీర్మానాలను గురించి ఆయా సభ్యులు ప్రస్తావించినప్పుడు ముఖ్యమంత్రి శ్రీ బి. సి. రాయ్ ఈ తీర్మానాల ప్రతిపాదనవిషయంలో తనకు అభ్యంతరమేమీ లేదన్నారు. నిబంధనల ప్రకారం రుపాకులు ముందలైనవి వాడబడిన ప్రతి సందర్భాన్ని గురించి దర్యాప్తు జరుగుతుందంటూ ఆయన ఇంకా ఇట్లా అన్నారు: అటువంటి దర్యాప్తు నివేదికలు ఎప్పుడూ మూల పారవేయబడుతూ వచ్చాయనే మాట నిజంకాదు. అటువంటిదర్యాప్తు ప్రభుత్వానికి తృప్తి కలిగించకపోతే అప్పుడు న్యాయవిచారణ జరిపించటం మామూలు. ముందు ఈ ఆహారఉద్యమం నిరమించబడాలి. పరిస్థితి ప్రశాంతం కావాలి. అప్పుడు ఇంకేమిచేయాలో ఆలోచించేందుకు కొవలసినంత వ్యవధి వుంటుంది.

ముఖ్యమంత్రి ఈ సూచనను ప్రతిపక్షాల పక్షాలవారు వేళాకోళంగా త్రోసిపుచ్చారు.

ప్రభుత్వ ఆహార విధానానికీ, ఆహారోద్యమం సందర్భంలో పోలీసుల అత్యాచారాలకూ నిరసన తెలిపే నిమిత్తం సుమారు పదివేలమంది ఈ సాయంత్రం పూరేగింపుగావెళ్ళి శాసన సభా భవనంవద్ద ప్రదర్శనం జరిపారు.

నిరాయుధీకరణ సమస్య:

సోవియెట్ ప్రతిపాదనపై సమితిలో చర్చకు విజ్ఞప్తి

కృశ్చేవ్ పథకం అమెరికాకు అగ్నిపరీక్ష అని చైనా వ్యాఖ్య

ఐక్యరాజ్యసమితి (న్యూయార్క్), సెప్టెంబరు 21:- "సంపూర్ణమైన నిరాయుధీకరణ"పై ఐక్యరాజ్యసమితి సర్వసభ్యసమావేశంలో చర్చ జరపవలెనని సోవియెట్ యూనియన్ నేడు అధికారపూర్వకంగా సమితిని అభ్యర్థించింది. సమస్తదేశాలు సమస్తసైన్యాలకు నాలుగు సంవత్సరాలలో స్వస్తిచెప్పవలెనని రష్యాప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ కొద్దిరోజులక్రితమే ప్రతిపాదించి ఉండడం ఈ సందర్భంలో గమనార్హం.

"సంపూర్ణ నిరాయుధీకరణ"ను "అతి ముఖ్యమైన, అత్యావశ్యకమైన" విషయంగా పరిగణించవలసిందని సోవియెట్ విదేశాంగ మంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికో అభ్యర్థించినట్లు "సమితి పత్రంగా" నేడు ప్రకటించిన ఒక నివేదిక తెల్పుతున్నది. అందులో ఇంకా క్రింది విధంగా వున్నది:

"పోటాపోటీగా ఆయుధ నిర్మాణం జరుగుతున్నందు వల్ల శాంతికి మహా ముప్పు వాటిల్లినది. ఇందువల్ల చైనా సంపూర్ణ నిరాయుధీకరణ గురించి వెంటనే చర్చించడం అవసరం.

"కొన్ని రాజ్యాల సాయుధ దళాలకు అణుశక్తి వ్యోమాస్త్రాలు చేర్పడం వల్ల సేమి, ఒకరాజ్యం మరొక దేశంలో అణ్వస్త్రాలను వుంచినందువల్ల సేమి, వ్యోమాస్త్ర ప్రయోగ కేంద్రాలను నెలకొల్పినందువల్ల సేమి అణుశక్తి-వ్యోమాస్త్ర యుద్ధం ప్రజ్వరిల్లే ప్రమాదం చాలా హెచ్చుతున్నది. ఇటువంటి యుద్ధం తెచ్చిపెట్టగల ఘోర వినాశం వర్ణనాతీతం.

ఒకవైపు సైనికరక్షణ వ్యవస్థలు వాటి వాటి సన్నాహాలలో వుండగా మరోకవైపు ఆయుధ నిర్మాణం పోటాపోటీగా జరుగుతున్నది. ఇందువల్ల అంతర్జాతీయరంగంలో ఉద్రిక్తత ఉద్భవిస్తూన్నది. స్వల్ప సంఘర్షణ మహాసమరంగా భగ్నమవ్వ ప్రమాదం ఎల్లప్పుడూ తాండవిస్తున్నది."

"అమెరికాకు అగ్నిపరీక్ష"
చైనా పత్రిక వ్యాఖ్య

పెకింగ్, సెప్టెంబరు 21: సోవియెట్ ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ క్రిందటి శుక్రవారం చేసిన నిరాయుధీకరణ ప్రతిపాదనలు అమెరికాకు అగ్నిపరీక్ష వంటివని చైనా కమ్యూనిస్టు పార్టీ పత్రిక "పీపుల్స్ డెయిలీ" నేడు వ్యాఖ్యానించింది.

ప్రచ్ఛన్నయుద్ధానికి స్వస్తి చెప్పవలెనని అమెరికా మనః పూర్వకంగా వాంఛిస్తున్నదా? లేదా?, శాంతి గురించి అమెరికా ఇంతకాలంగా చేస్తున్న నినాదాలు కార్యరూపం ధరించగలవా? లేదా? అన్న విషయాలు ఈ దెబ్బతో తేలిపోవాలనికూడా పెకింగ్ పత్రిక వ్యాఖ్యానించింది.

సోవియెట్ ప్రతిపాదనలో సమస్త ప్రపంచ ప్రజాసామాన్యం ఆశయాలు, వాంఛితాలు నిండివున్నవని "పీపుల్స్ డెయిలీ" మొదటిపేజీలో ప్రచురించిన సంపాదకీయంలో పేర్కొన్నది.

హైదరాబాద్, సెప్టెంబరు 21:— గుడివాడలో గుడివాడ సేవాట్రస్టు వారు నిర్వహించనున్న ఆయుర్వేద గురుకులములో నవంబరునుండి ఆయుర్వేద వైద్య, గ్రామవైద్య శిక్షణా తరగతులు ప్రారంభమౌతాయి. ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేదమండలి యీ గురుకులమును పరిగణిస్తూ ఉత్తర్వులు పంపారు.

పోలీసులకు గృహ నిర్బంధం
గుంతరాజుపల్లి గ్రామస్థుల చర్య

హైదరాబాదీ, సెప్టెం. 22: తమ ఆకతాయి పనులకు ప్రత్యక్ష సాక్ష్యం లేకుండా చేసే నిమిత్తం ఈ నెల 18 వ తేదీన ఇద్దరు పోలీసు జవానులను ఒక ఇంట్లో నిర్బంధించిన జైనం కడపజిల్లా గుంతరాజపల్లి నుండి అందిన వార్తల ద్వారా తెలుస్తున్నది.

గుంతరాజపల్లిలో గ్రామకక్షులు వున్నట్లు తెలుస్తున్నది.

ఇందువలన సెప్టెంబరు 8 వ తేదీ నుండి ఆ గ్రామంలో ఈ ఇద్దరు పోలీసులు బందోబస్తు డ్యూటీలోవున్నారు. సెప్టెంబరు 18 తేదీ మధ్యాహ్నం 3 గంటలప్పుడు గుంతరాజపల్లి గ్రామస్థులంతా బరిసెలు, కర్రలతో యుద్ధనినాదాలు చేసుకుంటూ ప్రతిపక్షీయులకు చెందిన బోడెప్పగారి రామప్ప ఇంటి మీదికి బయలుదేరినట్లు తెలుస్తోంది.

ఈ కానిస్టబుల్స్ ఇద్దరూ ప్రమాదం పసిగట్టి గ్రామస్థులు వెళ్లేవైపే పడవసాగారు. కొండి గంగరాజు అనే ఆయన మరో 8 మంది కలిసి పోలీసులిద్దరినీ పట్టుకొని వీరి అకృత్యానికి ప్రత్యక్ష సాక్షులుగా వుండేటట్లు నిమిత్తం గంగరాజు అనేవారి ఇంట్లో బంధించి బయట తాళంవేశారు. 19 వ తేదీ ఉదయం విముక్తి లభించగానే బోడెప్పగారి రామప్ప ఇంటికివెళ్ళిగా ఆ ఇలు పూర్తి తిసులబడిపోయివుంది. ఇంతలో ఒక హెడ్ కానిస్టబుల్ మరో ఇద్దరు పోలీసులు అక్కడికి వచ్చారు.

ఈ గృహనిర్బంధం గూర్చి దర్యాప్తు జరుగుతోంది. ఇంతవరకు అరెస్టులు ఏమీ జరుగలేదు.

పోలీస్ జవాన్ సాహసం
ఇద్దరికి ప్రాణభిక్ష

హైదరాబాదు, సెప్టెంబరు 22:— ఆంధ్రప్రదేశ్ పోలీస్ జవాన్ శ్రీ కె. ఎస్. రాజు ఈ నెల 18-వ తేదీన విశాఖపట్నం జిల్లా, తిలారుగ్రామం దగ్గర పడిగా ప్రవహిస్తున్న వాగులో దూకి ఎల్లా ఇద్దరిప్రాణం రక్షించాడో ఇక్కడికి తెలియవచ్చింది.

లిప్టన్ టి కంపెనీ డివిజనల్ సేల్స్ మన్, రిలీఫ్ సేల్స్‌మన్ 18-వ తేదీన జట్కాలో వెడుతూవుండగా అతివృష్టి ఫలితంగా బాదలిగడ్డ వాగుకు వరదతలింది. జట్కా వాగువరదకి కొట్టుకొని పోయింది. గుర్రం చచ్చిపోయింది. అందులోని ఈ ఇద్దరు ప్రవాహంలో మునిగిపోతూ వుండటం ఆ సమయంలో అటు వెడుతూవున్న శ్రీ రాజు చూసి వెంటనే వాగులోకిదూకి అతికష్టంమీద వాళ్ళిద్దరినీ ప్రాణాలతో గట్టుకు చేర్చాడు.

భవనాల అద్దెల కంట్రోలుచట్టం

మచిలీపట్నం, సెప్టెం 21: పట్టణ న్యాయవాదసంఘం ఎటీవల శ్రీ కొక్కిలాధుని పూర్ణమల్లి కొర్జునుడు అధ్యక్షతను సమావేశమై భవనాల అద్దెకంట్రోలు సవరణ బిల్లుపట్ల అంకితభావం వెలిబుచ్చింది. ఈబిల్లు న్యాయస్థానాల అధికారాలు తీసివేసి వాటిని జిల్లాకలెక్టరుకు, రెవెన్యూబోర్డుకు అప్పగిస్తున్నందున, ఈ బిల్లు ప్రతిపాదన విరమించాలని ప్రభుత్వాన్ని కోరింది.

చైనా ప్రాతినిధ్యం
సమితి సర్వసభ్యసమావేశం చర్చించాలని నేపాల్ విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి (న్యూయార్క్), సెప్టెంబరు 20: చైనా ప్రాతినిధ్యం సమస్యను చర్చనీయాంశాలలో చేర్చాలంటూ భారతదేశం చేసిన ప్రతిపాదననూ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం అంగీకరించాలని, అమెరికా తీర్మానం ప్రాతిపదికగా మరొక ఏడాదివరకు ఈ సమస్య పరిశీలించరాదంటూ సారథ్య సంఘం చేసిన సిఫార్సు త్రోసిపుచ్చాలని నేపాల్ నేడు కోరినది.

కమ్యూనిస్టేతరదేశాలు ఆఫ్ఘనిస్తాన్, ఘనా, ఐర్లెండుల ప్రతినిధులు, సోవియెట్ ప్రతినిధి నేపాల్ కోరికను బలపరిచారు. అమెరికా కోయిమంటాంగ్ చైనాల ప్రతినిధులు ప్రతిఘటించారు.

ఈ సందర్భంలో అమెరికా అవలంబించిన వైఖరి "వాస్తవ పరిస్థితులకు విరుద్ధమైనదని, ఉష్ణపక్షి వైఖరివంటి"దని అమెరికా విదేశాంగశాఖ మాజీ ఉద్యోగులు, సెనేటులోని అల్పసంఖ్యాక వర్గంవారు వెలిబుచ్చిన అభిప్రాయాలను "నేపాల్ ప్రతినిధి శ్రీ హృషీకేశ్ సాహా పేర్కొన్నారు. లోగడ ప్రచారంలేని ఈ అభిప్రాయాలను ఆయన పేర్కొనడం చాలాదేశాల ప్రతినిధులకు ఆశ్చర్యం కలిగించినది.

పీపుల్స్ చైనాశాంతి కాముక దేశం కాదనే వాదానికి సమాధానమిస్తూ శ్రీ సాహా ఇలా ప్రశ్నించారు: నిన్న మొన్న గుర్రాక్రమణం జరిపిన దేశాలు ఈనాడు ఐక్యరాజ్య సమితిలో సభ్యదేశాలుగా ఉంటూ మన్నన పొందడం లేదా! ప్రాథమిక మానవస్వత్వాలకు వ్యక్తి గౌరవానికి భంగం కలిగిస్తున్న దేశాలు సమితిలోలేవా?"

ఐక్యరాజ్య సమితిలో పీపుల్స్, చైనాకు ప్రాతినిధ్యం లభించే పర్యంతం ఫార్మోజా వివాదాన్ని, ఇతర ఆసియా సమస్యలను, నిరాయుధీకరణం అణ్వస్త్ర పరీక్షల విరమణం ఆకస్మిక దండయాత్రల నిరోధం మున్నగు సమస్యలను శాంతియుతంగా పరిష్కరించడం అసంభవం" అని శ్రీ సాహా చెప్పినప్పుడు ప్రతినిధులు హర్షధ్వానాలు చేశారు.

శ్రీ సాహా ఇంకా ఇలా అన్నారు: "ప్రపంచశాంతికి భంగం కలిగే ప్రమాదం ఏర్పడిన స్థితిలో సమితిలో చైనాకు ప్రాతినిధ్యం ఉండడం సమితికే క్షేమకరం. ఆనాడు సమితి చైనాను సంజాయిషీ కోరవచ్చు.

"సమితికి చైనా సంజాయిషీ చెప్పవలసిన బాధ్యత ఉన్నప్పుడు చైనా భారతదేశాల సరిహద్దు తగాయిదాను, టిబెట్ సమస్యను పరిశీలించడం సాధ్యం కాదా?"

సమితిలో సభ్యత్వం ప్రవేశం కోరి ప్రభుత్వాన్ని పరిగణించడంపై కాని ఇతర విషయాలపై కాని ఆధారపడరాదని, తాను ప్రాతినిధ్యంవహించే ప్రాంతంమీద ఆ ప్రభుత్వానికి అధికారం ఉన్నదో లేదో అనే అంశం మీదనే ఆధారపడాలని సమితి మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ ట్రిగ్వెలియే లోగడ వెలిబుచ్చిన అభిప్రాయాన్ని శ్రీ సాహా పేర్కొన్నారు.

సార్వభౌమ సంఘం సిఫార్సు చర్చకు వచ్చినప్పుడు భారతదేశం ప్రతిపాదనను నిరాకరించడానికి మారుగా అంగీకరించాలని, చైనా ప్రాతినిధ్యం సమస్య పరిశీలించరాదనే నూతన తొలగించాలని కోరుతూ శ్రీ సాహా సవరణలు ప్రతిపాదించారు.

చర్చ ప్రారంభిస్తూ సార్వభౌమ సంఘం సిఫార్సు 1950 లో సమితి సర్వసభ్య సమావేశం జరిపిన నిర్ణయానికి విరుద్ధమని శ్రీ సాహా సూచించారు. ఇది కొత్తగా ఒక దేశాన్ని గుర్తుకొనే ప్రతిపాదన కాదు. భిన్నతామండలి శాశ్వత సభ్యదేశం చైనా అని ఆయన అన్నారు.

అమెరికా ప్రాతికూల్యం

సార్వభౌమ సంఘం సిఫార్సును సర్వసభ్య సమావేశం అంగీకరించాలని అమెరికా ప్రతినిధి శ్రీ వాల్టన్ రాబర్ట్‌సన్ కోరినారు.

పీపుల్స్ చైనాకు ప్రవేశం కల్పించి క్యోమింటాంగ్ ప్రతినిధిని తొలగించడమే భారత ప్రతిపాదన లక్ష్యమని ఆయన అన్నారు.

"శాంతికి భంగం కలిగించడానికి అలవాటుపడిన ప్రభుత్వానికి ప్రాతినిధ్యం కల్పించడం సమితి ప్రణాళికను అపహాస్యం పాలు చేయడం, సమితికి సైతికంగా ఉన్న అధికారాన్ని రద్దుచేయడమూ అవుతుం"దని ఆయన వాదించారు.

కమ్యూనిస్టు చైనా సరిహద్దు పొడవునా ఈనాడు వైరుధ్యం సంఘర్షణ నెలకొన్నదని కూడా శ్రీ రాబర్ట్‌సన్ చెప్పారు.

ఒక ప్రధానమైన సమస్య చర్చించడానికి సర్వసభ్య సమావేశానికి ఉన్న హక్కును సార్వభౌమ సంఘం సిఫార్సు రద్దు చేస్తున్నదని ఆఫ్ఘనిస్తాన్ ప్రతినిధి శ్రీ అబ్దుల్ రహమాన్ పజ్వాక్ అభిప్రాయపడ్డారు.

ఈ సిఫార్సును ఆమోదించితే సర్వసభ్య సమావేశం అవహేళనకు గురిఅవుతుందని ఘనా ప్రతినిధి శ్రీ ఆలెక్స్ క్వాయిసన్ సాకీ చెప్పారు.

ఈ సమస్యను మూలంగమంగా చర్చించడం మూలంగా నిర్మాణాత్మకమైన సూచనలు జరగడానికి, తీర్పులు మైత్రి వివాదాలు శాంతియుతంగా పరిష్కారం కావడానికి దోహదమిస్తుందని బెల్జియం ప్రతినిధి శ్రీ లాంగ్ అన్నారు.

తరువాత సమావేశానికి కొంతసేపు వాయిదా వేశారు.

సమావేశం తిరిగి ప్రారంభమైనదిమొదలు సోవియెట్ ఉప విదేశాంగమంత్రి శ్రీ వాసిలీకుటెత్సోవ్ ఇలా చెప్పారు: "చైనా ప్రాతినిధ్యం సమస్యను చర్చనీయాంశాలలో చేర్చాలనే ప్రతిపాదనను రష్యా బలపరచుతున్నది.

"వైషమ్యం తగ్గించడానికి శాంతికాముక దేశాలు చేస్తున్న కృషి ఇటీవల కొంతమట్టుకు సఫలమైనది. ఈ స్థితిలో పీపుల్స్ చైనా హక్కులు పునరుద్ధరించడాన్ని ప్రతిఘటించడం అంతర్జాతీయ వైషమ్యం తొలగించే ప్రయత్నాలకు అడ్డుపడడమే."

రామచంద్రపురం, కాకినాడ తాలూకాలలో
దాదాపు 60 గ్రామాలకు దెబ్బ
కూళ్లగండి పూడ్చడానికి అహోరాత్రాలు
కృషి: 3½ లక్షల ఖర్చు అంచనా

["ఆంధ్రపత్రిక" ప్రత్యేక ప్రతినిధి]

కపిలేశ్వరపురం, సెప్టెంబరు 21: కూళ్ళవద్ద పడినగండిని పూడ్చడానికి రు 3½ లక్షలు ఖర్చవుతుందని అంచనావేశారు. పని రాత్రింబవళ్ళు నిర్విరామంగా సాగుతున్నది.

ఈ వరదలమూలంగా రామచంద్రపురం తాలూకాలో 40 గ్రామాలు, కాకినాడ తాలూకాలో 20 గ్రామాలు దెబ్బతిన్నాయి.

రామచంద్రపురం తాలూకాలోని వాకతిప్ప, కుళ్ల, పొమర్రు, కోరుమిల్లి గ్రామాలు మరీ దెబ్బతిన్నాయి. 60వేల ఎకరాలలో పంట పూర్తిగా నష్టమైంది.

మరో 80 వేల ఎకరాలు నీట మునిగాయి. గండిపడిన చోట 200 ఎకరాలలో ఇసుక మేటవేసింది.

నష్టపడిన ఇతరగ్రామాలు: అంజారు పానంగిపల్లి, సత్యవాడ, తామరపల్లి,

కార్మిక ప్రతినిధులతో శ్రీ కృష్ణ్చేవ్ ఘర్షణ

రష్యా ప్రధానికి మర్యాద చూపమని ప్రజలకు అమెరికా అధ్యక్షుని విజ్ఞప్తి

సాన్‌ఫ్రాన్సిస్కో, సెప్టెంబరు 21: రష్యా ప్రధాని శ్రీ నికితా కృష్చేవ్, అమెరికా కార్మికసంఘాల ప్రతినిధులు గత రాత్రి ఇక్కడ మూడుగంటలు 20 నిముషాలసేపు రహస్యంగా సమావేశమై తీవ్రంగా వాదోపవాదాలు జరుపుకున్నారు. చివరకు రష్యాప్రధాని "మన వైఖరులలో సమన్వయం అసంభవం" అని అన్నట్టుగా చెప్పబడుతున్నది.

చర్చలలో ఒక సందర్భంలో శ్రీ కృష్చేవ్ మండిపడుతూ, రాజకీయ స్వయం నిర్ణయాధికారపు సమస్యను చర్చించకుండా వుంటే మంచిదని చెప్పినట్లు యునైటెడ్ ఆటో మొబయిల్స్ వర్కర్సు యూనియన్ అధ్యక్షుడు శ్రీ వాల్టర్ రాయిథర్ వల్లడించాడు.

అమెరికా కార్మికసంస్థల ఉపాధ్యక్షులు ఎడుగురు ఏకగ్రీవంగా, అమెరికన్ కార్మికులు కార్మిక నియంత్రిత నిరాకారాన్ని అంగీకరించరని నొక్కివక్కాణించగా, రష్యా ప్రధాని సోవియట్ వ్యవస్థను గట్టిగా సమర్థించాడని కూడా శ్రీ రాయిథర్ చెప్పాడు.

శ్రీ కృష్చేవ్‌కు, అమెరికా కార్మిక ప్రతినిధులకు ప్రథమంగా జరిగిన ఈ విందు సమావేశంలో ఒక కార్మిక సంఘం ప్రతినిధి శ్రీ జార్జి మీనే పాల్గొన నిరాకరించాడు.

నిరాయుధీకరణ సమస్య చర్చకు వచ్చినప్పుడు శ్రీ కృష్చేవ్ ఎంతో ఆందోళన చెందుతున్నట్టుగా కనిపించాడట. నిరాయుధీకరణలో తనిఖీ ఏర్పాట్లు, కట్టుదిట్టమైన కంట్రోల్స్ అత్యవసరమని విద్యుచ్ఛక్తి కార్మికుల సంఘం ప్రతినిధి శ్రీ జేమ్స్ కార్ ప్రశ్నించినప్పుడు, అమెరికాకు విదేశాలలో సైనిక కేంద్రాలు వున్నందున అమెరికా కోరుతున్న విధంగా తనిఖీ ఏర్పాట్లు, కట్టుదిట్టమైన కంట్రోల్సుకు తాను అంగీకరించనని శ్రీ కృష్చేవ్ అన్నాడట. అయితే కొంతసేపటికి వీటికి తన అంగీకారాన్ని సూచించాడట మరొక సందర్భంలో అమెరికా ఇంకా డాలర్ల మార్కులనే అనుసరిస్తున్నదని చెప్పి అమెరికాను నిందించడం ప్రారంభించాడట.

ఇలా అమెరికాను నిందించడమే వేదిక ఎలా జరిగిందని విలేఖరులు అడిగిన ప్రశ్నకు శ్రీ రాయిథర్ సమాధానం చెబుతూ అన్ని విషయాలను గురించి స్థూలంగా మాట్లాడుకున్నప్పుడు ప్రెసిడెంట్ నాయకుడు చాలా ఆగ్రహంలోనున్నాడని, ఇక వాని పెదరాలలోకిపోయి చిప్పలు పాడంతో అందోళన చెందడం ప్రారంభించారని వివరించారు.

రాజకీయ స్వయం నిర్ణయాధికారం చేయవద్దని చర్చకుంగానే శ్రీ కృష్చేవ్ మండిపడగా, శ్రీ రాయిథర్ "కొంతలో చెప్పే సమాధానం సంతృప్తికరమైనది కాకపోయినా" అన్నాడట.

"సోవియట్ యూనియన్‌లో కార్మికులు సమ్మెచేయగలదా" అని వాణిజ్య కాలేజి కార్మిక సంఘం ప్రతినిధి శ్రీ జోసెఫ్ కురాన్ ప్రశ్నించినదానికి రష్యాప్రధాని "సోవియట్ కార్మికులకి సమ్మెచేసే హక్కువుంది. కాని దాని అవసరం లేనందున సోవియట్ యూనియన్‌లో ఈసమస్య సమ్మెలు లేవు" అని సమాధానం చెప్పినట్టు శ్రీ రాయిథర్ వెల్లడించాడు.

నియంతృత్వం లేకుండా ప్రభుత్వపు ఆర్థికసమస్యం సంభవం కాగలదా? అని ఇనులీటిన్ కార్మికసంఘం ప్రతినిధి శ్రీ ఇనులీటిన్ రష్యా ప్రధానిని ప్రశ్నించి, స్కాండినేవియా దేశాలలో ఈ పద్ధతికలదని ఉదాహరించగానే శ్రీ కృష్చేవ్ తనను తాను మర్చిపోయినట్టుగా కనిపించాడని "చర్చకు అయోగ్యమైన వెధవప్రశ్న" అని కోపంగా అంటూ సమాధానమే చెప్పలేదట.

ప్రజల స్వయం నిర్ణయాధికారాన్ని గురించికూడా అమెరికన్ కార్మికనాయకులు ప్రశ్నించగా ప్రజలందరికీ తమ భవిష్యత్తును నిర్ణయించుకోవడానికి హక్కు కలదని స్థూలంగా సమాధానం చెప్పాడట. అయితే జర్మనీపట్ల రష్యా వైఖరిమాట ఏమిటన్న ప్రశ్నకు తూర్పు జర్మన్ ప్రజలు తమ నిర్ణయాన్ని తాము చేసుకున్నారని దానిలో సోవియట్ జోక్యం ఎంతమాత్రం లేదని శ్రీ కృష్చేవ్ వాదించాడట. హంగరీ విప్లవంసంగతి రాగా "విప్లవకారులు ధ్వంసకులు, లూటీలుచేసేవారు" అని చెప్పాడట. దీనిమీద ప్రజల స్వయం నిర్ణయాధికారాన్ని కాదనడానికి సోవియట్ ప్రభుత్వం తన సైనికశక్తిని వినియోగించినదనడానికి ఇదొక నిదర్శనం అమెరికా కార్మిక నాయకులు చివరకు రష్యాప్రధానికి తెలియజేశారట.

ఇలా చర్చలు తీవ్రంగా సాగినందువల్ల తాము ఉద్దేశించిన అనేక ప్రశ్నలను రష్యా ప్రధానిని అడగలేదని కూడా శ్రీ రాయిథర్ అన్నాడు. ఫిష్షెలో ఒకసందర్భంలో శ్రీ కృష్చేవ్ హాలీవుడ్‌లో తమకు చూపించిన నృత్యం ఫోటో ఒకటి చూపుతూ లేచి నిలబడి, తన కోటును పైకెత్తి నృత్యం చేస్తున్నట్టుగా నటించి, తాము ఇలాంటిచేష్టలను చూడడానికి ఇక్కడకు రాలేదు" అనికూడా అన్నాడట.

పశ్చిమ జిల్లా రేడియో స్టేషనులు ప్రసారంచేసే వార్తలను సోవియట్ రష్యాలో ఎంగువల్ల నిషేధించకుండా చేస్తున్నారనిఅంటూ "ఒక వైపునవారలు ఒక చోటనుంచి మరొకచోటకు స్వేచ్ఛగా పంపకోవాలిఅంటూ నే ఇలా చేయడం బాగుందా" అని ఒక కార్మిక నాయకుడు ప్రశ్నించగా, శ్రీ కృష్చేవ్ కోపంగా గుప్పిటముసి బల్లమీద గట్టిగా గుద్దుతూ "మీరెవిటి తీవ్రలు సన్నారు" అని ఆ ప్రశ్న అడిగిన వ్యక్తిని ప్రశ్నించాడట. "కాల్చిన గొడ్డు మాంసం" అని సమాధానం రాగానే "నాకు బీటురుంపలమాపు యిష్టం" అంటూ శ్రీ కృష్చేవ్ ఇలా అన్నాడట: "మీరు మీకు కావలసిన మాంసం తినండి. సోవియట్ యూనియన్‌లో కార్మికులు బీటురుంపలమాపు తింటారు."

అంతట శ్రీ రాయిథర్, ప్రజలు తాము కోరుకున్నది విచ్చేహక్కును కలిగివుండాలని అనగానే సోవ్యా ప్రధానికి మరింతగా కోపంవచ్చిందట. చివరకు చర్చల తోరణి క్షీణించి పోయిందట.

చర్చల అనంతరం శ్రీ కృష్చేవ్, అమెరికా కార్మిక ప్రతినిధులను భోజనానికి మరింతగా కోపంవచ్చిందట. చివరకు చర్చల తోరణి క్షీణించి పోయిందట.

శ్రీ కృష్చేవ్ అమెరికా కార్మిక ప్రతినిధులను భోజనానికి ఆహ్వానించగా

కావలెను
మా కార్ఖానాకు పార్టుటైమ్ ఏజెంట్లు కావలెను. వివరములకు ఉచిత కాంపిబ్బంధకు వ్రాయగోరడమైనది. Girson Knitting Works, Ludhiana (100)

మీకు అవసరమైన
* వ్యవసాయ పనిముట్లు
* ఇంజనీరింగ్ పనిముట్లు
* కొలత పనిముట్లు
వగైరాలకు
మాతో సంప్రదించండి
అబ్దుల్ కాదర్ & సన్సు
7, అంగప్పనాయకి వీధి,
పి. పి. బాక్సు నెం. 229,
మద్రాసు-1.

కావలెను
శ్రేష్టమైన మా పండ్లపాడి విక్రయమును ఆంధ్ర ప్రదేశ్‌లో అభివృద్ధి చేసేందుకు ధారాళమైన పరతులమీద డిస్ట్రిబ్యూటర్లు కావలెను. ఇందులో ఆసక్తి గలవారు బాక్సు నెం. 8318, C/o ఆంధ్రపత్రిక, మద్రాసు-1 కు వ్రాయగోరడమైనది.

P.U.C.(లేక)S.S.LC (లేక)H.S.C. పాస్ (లేక) ఫెయిల్ విద్యార్థి; విద్యార్థినులకు శిక్షణ యివ్వబడును.
పోస్టల్ & రైల్వే టెలిగ్రఫిస్టులుగను, క్లర్కులుగను, అసిస్టెంట్ స్టేషను మాస్టర్లుగను, సిగ్నలర్సుగను, వైర్‌లెస్ ఆపరేటర్లుగను మరియు టెలిఫోన్ ఆపరేటర్లుగను పనిచేయుటకు శిక్షణ యివ్వబడును పూర్తి వివరములకు 50 న.పై. M. O. ద్వారా పంపవలయును.
Principal
A. T. & W. T. College
Pothurivari thota, Guntur-1.

టెండరు నోటీసు
బాబ్బిలి మునిసిపాలిటీ
రు. 85,500 లకు విలువగల తిప్కుపన్నుకొరకు వసతులు కట్టుటకు పిలువబడిన టెండర్లు బొబ్బిలి మునిసిపలు ఆఫీసులో తే 8-10-59 ది పా॥ 4-00 x oll లవరకు అందుకొనబడి అదేరోజున 5 x oll లకు క్రింద సంతకము చేసినవారిచేగాని వారి అధికారము పొందిన తదితర ఉద్యోగిచేగాని తెరువబడును. అందుకు సంబంధించిన షరతులు, కొటేషనులు మునిసిపలు ఆఫీసునుండి దరఖాస్తుపెట్టి పొందవచ్చును.
(సం) వి. వి. శర్మ
కమీషనర్.

శ్రీ త్యాగరాజ గాన సభ, ఏలూరు
1959-60 సంగీత పోటీలు
ది 8-10-59, 4-10-59 తేదీలలో ఈ సభవారిచే సంగీతము వృత్తిగాని 25 సంవత్సరములలోపు యువతీ యువకులకు రెండు శ్రేణులలో గాత్ర సంగీత పోటీలు జరుపబడును.
బహుమతులు:— 1 వ శ్రేణి: మొదటి రు 50/- విలువగల స్వర్ణ పతకము, రజతపాత్ర. రెండవ శ్రేణి: రెండు రజత పాత్రలు.
దరఖాస్తులు చేరుటకు ఆఖరు తేది 30-9-59.
వివరములకు:— కార్యదర్శికి వ్రాయవలెను.

శ్రేష్ఠతయందును సొగసుయందును అసమానమైనవి...
నువట్‌లాల్ పైన్‌మిల్స్ "రాస్ కుమారి" వాయిల్స్ బార్డెట్టువంటి మృదువైనవి, ఉతుకదగినవి, మన్నికైనవి, పెర్సి లైస్డ్‌వి, మనోహర రంగులో నున్నవి. "రాస్ కుమారి" పొగనుకు శ్రేష్ఠతకు ఎన్నికైన పేరు, "రాస్‌కుమారి" వాయిల్స్, తెల్లవి, రంగువి, అద్దకములకు, ఎంబ్రాయిడరీలకు దివ్యమైనవి.
వాయిల్స్ అని మాత్రమే అడుగకండి, రాస్ కుమారి అనండి!
రాస్ కుమారి
అసలైన మెర్సిరైస్డ్ సూపర్ ఫైన్ వాయిల్
డిస్ట్రిబ్యూటర్లు
హెచ్. హరిలాల్ అండ్ కం.,
గార్డన్ గల్లీ ఎమ్. జె. మార్కెట్,
బొంబాయి-2
టెలిఫోన్: టార్ 34292
MPS—TEL

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd. by S. Radha Krishna, at the Andhra Patrika Press, 7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambha Prasad. Phone: Madras 2544 & 21747: Hyderabad 5703.

పొగాకు సమస్యల పరిశీలనకు త్వరలో సంఘం ఏర్పాటు

శ్రీ లాల్ బహదూర్ వెల్లడి: విదేశీ ద్రవ్యం ఆర్జించే పరిశ్రమను నిర్లక్ష్యం చేయమని హామీ

గుంటూరు, సెప్టెంబరు 21: "పొగాకుకు సంబంధించిన సమస్యలన్నింటినీ జాగ్రత్తగా పరిశీలిస్తాము. ఇకముందు ఏర్పాటుచేసే పొగాకు వాణిజ్య రాయబారసంఘాలలో ఈ పరిశ్రమకు సంబంధించిన ఒకరిద్దరు ప్రతినిధులకు అవకాశం ఇస్తాము. పొగాకుఉత్పత్తి, వాణిజ్యానికి సంబంధించిన సమస్యల పరిశీలనకు రాష్ట్రప్రభుత్వంతో సంప్రదించి విచారణ సంఘాన్ని కేంద్రప్రభుత్వం ఏర్పాటుచేస్తుంది" అని పొగాకు ఉత్పత్తిదారులూ, వ్యాపారస్థుల సమావేశాన్ని ప్రారంభిస్తూ కేంద్రప్రభుత్వ వాణిజ్య పరిశ్రమలశాఖమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి అన్నారు.

కేంద్రమంత్రి శ్రీలాల్ బహదూర్ శాస్త్రికి విజ్ఞప్తిపత్రాన్ని మార్కెట్ కమిటీ అధ్యక్షులు శ్రీ ఎ. వీ. రాఘవరెడ్డి సమర్పించారు. ఇండియన్ టొబాకో అసోసియేషన్ తరపున శ్రీ ఎ. ఎస్. కృష్ణ, మార్కెట్ తరపున శ్రీ కె. వి. సత్యనారాయణ, ఈస్ట్ ఇండియా టొబాకో అసోసియేషన్ భారతి పొగాకు వాణిజ్యమండలి, చీరాలూరి పేట పొగాకు వ్యాపారస్థుల సంఘం, పగుచూరు పొగాకు వ్యాపారస్థుల సంఘం, తాడికొండ ఆంధ్రాటొబాకో అసోసియేషన్ తరపున కేంద్రమంత్రికి విజ్ఞప్తి పత్రాలను సమర్పించారు.

పొగాకు పరిస్థితులను శ్రీ ఏకాంబరేశ్వరరావు వివరించారు. కొవ్వూరు సభ్యుడు శ్రీ జి. రామప్పారెడ్డి, కొవ్వూరు పరిషత్తు సభ్యుడు శ్రీ కొచిన సుబ్బారావు, పొగాకు ఉత్పత్తిదారుల సంఘం, ఆంధ్ర పొగాకు ఉత్పత్తిదారుల సంఘం తరపున స్వాగత పత్రాలను సమర్పించారు. (మంత్రి తిమ్మారెడ్డి అధ్యక్షోపన్యాసం నిన్నటి ప్రకటించాం-సం)

ఉత్పత్తిలో పరిమితి

ఒక పరిమితి, అదుపూ అనేవేమీ లేకుండా పొగాకు పండించితే, ఉత్పత్తిదారులు చిక్కులలోపడి, పరిపాలనా నిర్వాహకులకు ఇరాకటంగా పరిణమిస్తుందని సభను ప్రారంభిస్తూ శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి హెచ్చరిక చేశారు. వాణిజ్య పంటల విషయంలో తెవలకు ఎంత శ్రద్ధా పక్షులు న్నా ఈ ప్రణాళిక కాలంలో కొంత అదుపు అవసరమవుతోందన్నారు. ఇంకా ఇట్లా చెప్పారు:

"దేశంలో పొగాకు వాడకము య్యే పగుకు అనే దృష్టితోనూ పొగాకు ఎగుమతి అయ్యేదనే దృష్టితోనూ కూడా పొగాకు చాలా ముఖ్యమైనది. దేశం మొత్తంమీద విదేశాలకు ఎగుమతి అయ్యే పొగాకులో నూటికి 90 వంతులు ఆంధ్రప్రదేశ్ నుంచే ఎగుమతి అవుతోంది."

"వర్జీనియా పొగాకు, నాటు పొగాకు అని రెండురకాలు. వర్జీనియా పొగాకుది ఈనాడు అంత పెద్ద చిక్కుగా లేదు, పరిశ్రమలలో దానిని బాగానే వాడుతున్నారు. విదేశాలకు బాగానే ఎగుమతి అవుతోంది."

"కాలే, కాలమాన పరిస్థితులు పరిగ్గా లేనందున నాటు పొగాకు వాసిగా తయారయి 200-280 లక్షల పౌన్లు అమ్మకం కాకుండా రైతులవద్ద నిలచిపోయినది. దీనిలో 100 లక్షల పౌన్లు పొగాకు చెడిపోయినది. ఇతర రాష్ట్రాలకు గానీ విదేశాలకు గానీ దీనిని అమ్మే ఉపాయం లేదు. మిగతా పగుకును వెంటనే అమ్మివెయ్యాలి."

"పొగాకు పరిశ్రమ సమస్యల పరిష్కారానికి తాత్కాలిక దీర్ఘకాలిక పరిష్కార మార్గాలూ కూడా యోచించాలి. వెంటనే ఫలితాలు ఇచ్చే పరిష్కార మార్గాలుగా వాణిజ్య సంస్థలూ, మార్కెటింగ్ సొసైటీలూ ఇంకా ఎక్కువ పగుకు కొనేట్టు చెయ్యాలి. వి. ఎల్. టి. డి, నేషనల్ టొబాకో కంపెనీవంటి సంస్థలు ఇంకా ఎక్కువ శ్రద్ధతీసుకుని, ఇంకా కొంత పగుకు కొనడం ద్వారా యీ సమస్య పరిష్కారానికి సహకరిస్తుందని ఆశిస్తున్నాను."

విదేశాలకు ఎక్కువ ఎగుమతి

"పిల్లిసంతకి ఎక్కువ పగుకు విదేశాలకు ఎగుమతి చెయ్యాలి. ప్రభుత్వ వాణిజ్య నిర్వహణసంస్థ ఈవిషయంలో ప్రత్యేకంగా శ్రద్ధవహిస్తున్నది. జపాన్‌తో ఈ విషయమై సమాలోచనలు జరపగా 15 లక్షల పౌన్లు నాటు పొగాకును అదేశానికి పంపించే యేర్పాటు జరిగినది. ఇంకా కొన్ని దేశాలతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నవి. నవ నాటు పొగాకు విదేశాలకు ఎగుమతిచేసే విలువ కనుపిస్తోంది."

"కొత్తమార్కెట్లను ప్రభుత్వ వాణిజ్యసంస్థ కనిపెడుతుంది. ఈ లావాదేవీలలో ఆ సంస్థకు నష్టం వస్తోంది. ఆ నష్టాన్ని ఎట్లా భర్తీ చేయవలసినదీ కేంద్ర ఆర్థికశాఖా, కేంద్రప్రభుత్వమూ ఆలోచిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గట్టిగా యత్నించి ఈ క్లిష్ట పరిస్థితిని నివారించగలవనుకుంటున్నాను."

"ఇక దీర్ఘకాలిక పథకాల సంగతి. ఉత్పత్తిదారులవద్దనో, వ్యాపారస్థుల వద్దనో దాదాపు 200 లక్షల పౌన్లు పొగాకు అమ్ముకోకుండా నిలవ ఉండడం అనేది దాదాపు ఏటేటా జరిగే వ్యవహారంగా తయారయినది కనుక కొత్త మార్కెట్లను కనిపెట్టడం అవసరం. కొనేవారికి సంతృప్తి కలిగేట్టు మేలిరకం పొగాకు ఉత్పత్తి చెయ్యాలి. విదేశాలలో పోటీకి నిలబడగలిగేట్టు వాణ్యమైన పొగాకు పండించాలి."

యంత్రాలవంటివాటిని కొనేందుకు స్టెర్లింగ్ అవసరంకనుక ఎగుకు బగులు సరుకు తీసుకొనే పద్ధతి వాణిజ్య పద్ధతికి చేను సుముఖంగా లేను. పశ్చిమ జర్మనీవంటి విదేశాలనుంచి యంత్రాలనూ ఇతరపరికరాలనూ మనం తెప్పించుకోవలసి వున్నది. స్టెర్లింగ్ ప్రాంతాలలో ఇదివరకటి మార్కెట్లను మనం నిలబెట్టుకోవాలి. వాటితోపాటు కొత్త మార్కెట్లను ఏర్పాటు చేసుకోవాలి."

పరిశ్రమను దిగజారి పోనివ్వము

"విదేశ ద్రవ్యం బాగా సంపాదించే ఈ పరిశ్రమను దిగజారి పోనివ్వము. చేను పొగాకు తాగను. కనుక సిగరెట్ ఫ్యాక్టరీ ఏర్పాటుచేసే విషయంలో నాకు అంత ఉత్సాహం లేదు. ఏమైనా పరిశ్రమను శ్రేయస్సుదృష్ట్యా ఇంకో సిగరెట్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసే సంగతిని వాణిజ్య పరిశ్రమలశాఖ శ్రద్ధగా పరిశీలిస్తుంది."

శ్రీ రఘురామయ్య ఆశాభావం

పొగాకు పరిశ్రమల పరిష్కారం విషయంలో రాష్ట్ర ప్రభుత్వంకూడా శ్రద్ధ వహిస్తున్నదనుకు రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ కె. రఘురామయ్య సంతోషం ప్రకటించారు. ఈ సమస్యను శ్రీ శాస్త్రి శాశ్వతంగా పరిష్కరించగలుగుతారని ఆశిస్తున్నామన్నారు. ఇతర శాఖలలో మాదిరిగా రైతులను నిలచిపోయిన పరుకును చలామణి చెయించే బాధ్యతను కేంద్ర ప్రభుత్వం స్వీకరిస్తుందని ఆశిస్తున్నామని కూడా శ్రీ రఘురామయ్య చెప్పారు.

పొగాకువల్ల వచ్చే ఆదాయమంతా కేంద్ర ప్రభుత్వానికి పోతుంది కనుక ఈ సమస్య పరిష్కారం విషయంలో కేంద్ర ప్రభుత్వమే ప్రధానపాత్ర నిర్వహించాలని రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేయవలసినది తప్పకుండా చేస్తుందన్నారు. (స్వ. వి.)

కొరుండమ్ యూనివర్సల్ సంస్థ మేనేజింగ్ డైరక్టర్ శ్రీ ఎమ్. వి. అగుణాచలగారు (కుడివైపు చివర ఫొటోలో) జర్మనీయ ఉత్పత్తిదారుల సభ్యునిగా విషయ నిర్ణయ సమిత్తం పశ్చిమజర్మనీ, బ్రిటన్, అమెరికాలకు విమానంలో బయలుదేరి వెళ్ళారు. మీనంబాకం విమానాశ్రయంలో ఆయనకు శ్రీ వి. ఎమ్. మురుగప్పచెట్టియార్, శ్రీ వి. ఎం. ఎం. అగుణాచలం వీడ్కోలు యిచ్చారు.

ఖమ్మం కళాశాల ప్రభుత్వస్వాధీనం

ఆస్తుల స్వీకరణ. అప్పులకు తమ బాధ్యత లేదని స్పష్టీకరణ

ఖమ్మం, సెప్టెంబరు 2.—

శ్రీ రావిభక్త గంటాల నారాయణరావు ఆర్ట్సు, సైన్సు కళాశాలను ప్రభుత్వం స్వాధీనపరుచుకుంటుంది. కళాశాలకు సంబంధించిన ఆస్తులు స్వీకరించడం జరుగుతుందికాని, అప్పుల విషయంలో తమ బాధ్యత ఏమీ లేదని ప్రభుత్వం స్పష్టంగా తెలిపినట్లు తెలిసింది. లోగడనుండీ పనిచేస్తూవున్న సిబ్బందికే ఉద్యోగాలలో భర్తీ చేయడానికి సంకల్పించినట్లూ, లోగడ ఉద్యోగ కొలాన్నికూడా పరిశీలనకు తీసుకోనున్నట్లూ తెలియవచ్చింది. ప్రస్తుతం దివికి శ్రీరావిభక్త గంటాల నారాయణరావు, ప్రభుత్వ ఆర్ట్సు, కళాశాల అనే నామకరణం వ్యవహారంలో వుంది.

కళాశాలవిద్యార్థుల సంఖ్య ప్రస్తుతం నాలుగువందలకు పైగా వుంది. ఇందులో సుమారు రెండు వందలకు ది పరకూ ఆర్ట్సు, సైన్సులలో మూడువంతుల్ని రాల డిగ్రీ కోర్సు విద్య నభ్యసిస్తున్నారు. (స్వ. వి.)

పరదల్లో ఏటిగట్లపైనే స్త్రీల కాన్పులు

భువనేశ్వర్, సెప్టెంబరు 21: వరద బాధితులకు వైద్యసహాయం అందిస్తే కొండలో ఎగుకొట్టి వలసి వచ్చిన ఒక ముఖ్య సమస్య గట్లమీదనే స్త్రీల ప్రసవం.

వరదలకు ఊరు విడిచి నీరూల్లా ప్రాంతంలో గట్లమీద కాలక్షేపం చేస్తున్నవారిలో ఐదుగురు స్త్రీలు గత వారంలో ప్రసవించారని కాంగ్రెసు శాసన సభ్యుడు శ్రీ పద్మచరణ్ సామంత్ సింగ్ చెప్పారు. ఎండ, వాన, గాలికి, గురియైన ఈ పసి బిడ్డలలో ఒకరు మరణించారు.

అదిలాబాద్‌లో చౌకధర దుకాణాలు

హైదరాబాద్, సెప్టెంబరు 20: పట్టణంలో చౌకధర దుకాణాలను ఏర్పాటు చేయాలని అదిలాబాద్ మునిసిపల్ కమిటీ నిశ్చయించినట్లు తెలిసింది. ధాన్యం చౌకగా అమ్మేందుకు వీలుగా విరాళంక్రింద అయిదు వేల రూపాయలను కేటాయించారు.

చౌకడిపోల ద్వారా ధరల పెరుగుదలను అరికట్టే నిమిత్తం విరాళి మొత్తమును ఎక్కువచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పెనుగంగ వరదబాధితులపట్ల పానుభూతి తెలుపుతూ మరొక తీర్మానం చేశారు.

ఎస్. పి. సి. బొండు
ఎద్దు వాళాల చీలలనే వాడండి.
టోకు వర్తకులు:
ఎస్. పొన్నుస్వామి చెట్టియార్
పోస్టుబాక్సు నెం. 49, కరూరు (ద.ఇం)
తిరుచిరాపల్లి జిల్లా.

చంద్రగోళంచుట్టూ అయస్కాంత మండలంలేదు

సోవియట్ లూనిక్ వెల్లడించిన రహస్యం

మాస్కో, సెప్టెంబరు 20: రష్యన్ శాస్త్రజ్ఞులు గతవారం చివరలో చంద్రగోళమీద దించిన రాకెట్‌కు సంబంధించిన పరిశోధనల వివరాలు కొన్ని మాస్కో రేడియో నేటి శాంతి టాస్ వార్తాసంస్థ అందజేసిన వివరాలను ప్రకటించింది.

రాకెట్‌లోని చివరిభాగం, దానిలో అమర్చిన గోళాకారపు లోహపాత్రి కూడా చంద్రగోళమీద దిగినట్టూ ఈ ప్రకటనలో స్పష్టపరచారు. ఇంతవరకు చేరిన సమాచారాన్నిబట్టి, చంద్రగోళానికి సమీపంలో అయస్కాంత పుమండలం లేదని తెలియవచ్చిందట. రాకెట్ పయనించిన మార్గాన్నిబట్టి దాని చివరిభాగం చంద్రగోళమీద దిగినట్టుగా చెప్పగలుగుతున్నారట.

భూమి చుట్టూ కక్ష్యలోంతి మైన అయస్కాంత మండలం కలదని, అది రెండు పొరలుగా వుందని ఇంతవరకు పంపిన ఉపగ్రహాలనుబట్టి తెలియవచ్చింది.

మలయారాజుకు అస్వస్థత

కౌలాలంపూర్, సెప్టెంబరు 21: ఇక్కడ బంగ్‌సరీ ఆస్పత్రిలో ఉన్న మలయా రాజు శ్రీ అబ్దుల్ రహమాన్ చికిత్సార్థం ఈనేటి ఉదయం సింగపూర్‌నుంచి ప్రాణవాయువు అందజేసే పరికరాలను తెప్పించారు.

శ్రీనారసింహ హోమియో మెడికల్‌హాల్ & ఇన్‌స్టిట్యూట్
ఉల్లిపాలెం, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్.
ఈ సంస్థలో శ్రీ గవర్నమెంటు వారి రిజిస్ట్రేషన్ పరీక్షల సిలబస్ ననుసరించి బోస్టల్ ట్యూషన్ ఇవ్వబడును. వివరములకు 25 న.పై. స్టాంపులు పంపవలయును.

సైన్యాధికారుల కాల్పివేత

ఇరాక్ ప్రభుత్వంపై కుట్ర ఫలితం

బాగ్దాద్, సెప్టెంబరు 20: ఇరాక్ ప్రభుత్వంపై కుట్రపన్నినారనే నేరానికి 18 మంది సైనికాధికారులను తుపాకులు పేల్చి చంపినట్లు బాగ్దాద్ రేడియో నేడు ప్రకటించింది. వీరు గతమార్చిలో కిర్కూక్‌లో జరిగిన విప్లవంలో పాల్గొన్నారట.

1958 జూలై విప్లవానికిముందు దేశానికి ద్రోహంచేసినవారనే నేరంపై వలసిన పౌరులను ఉరితీసినట్లు కూడా బాగ్దాద్ రేడియో ప్రకటించింది.

విద్యుచ్ఛక్తి సలహామండలి

హైదరాబాద్, సెప్టెంబరు 21: విద్యుచ్ఛక్తి సప్లయి చట్టంక్రింద ప్రభుత్వం 14 మంది సభ్యులతో పబ్లిక్ వర్క్సుశాఖ కార్యదర్శి శ్రీ ఆర్. ప్రసాద్ అధ్యక్షుడుగా ఒక సలహా మండలిని ఏర్పాటు చేశారు.

మండలి సభ్యులు: శ్రీ పి. దామోదరరెడ్డి, (ఆర్థిక కార్యదర్శి), విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీరు శ్రీ ఎస్. వి. భాస్కర్, విద్యుచ్ఛక్తిమండలి ప్రధాన ఇంజనీరు శ్రీ వి. పద్మనాభరావులు ఇన్‌స్పెక్టరు జనరలు, ద. భా. విద్యుచ్ఛక్తి సంస్థల సంఘం కార్యదర్శి శ్రీ ఎస్. వెంకట్రావన్, శ్రీ వి. జి. ఎస్. వి. ప్రసాద్, పి. యల్. భండారి, జి. కె. అంబాడి, (చీఫ్ ఎలెక్ట్రికల్ ఇంజనీరు, దక్షిణ రైల్వే) వ్యవసాయశాఖ డైరెక్టరు, కె. యల్. నరసింహం, జి. సంజీవరెడ్డి ఆంధ్రా సిమెంటు కన్‌స్ట్రక్షన్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ కె. వి. సోమయాజులు, శ్రీ వాసుదేవ కృష్ణ జీనాయక్.

కాంగ్రెస్ గణతంత్రలకు అప్పుడే స్పర్థలు ప్రారంభం

భువనేశ్వర్, సెప్టెంబరు 21: గణతంత్ర పరిషత్తు పీఠాధిపతులు కాకినాడ చేయడానికి, పరిషత్తును అవమానాలకు గురిచేయడానికి కాంగ్రెసుసంస్థ ప్రత్యేకంగా పనిచేస్తున్నదనీ, ముఖ్యంగా ఇది గంజాం, కోరాపుట్టి, జిల్లాలలో మహాకోశల్ జిల్లాలలో జరుగుతున్నదనీ ఫిర్యాదులు చేరినట్లు పరిషత్తు కార్యదర్శి పదవీవేళావంతిరం ఒక ప్రతినిధి వేశారు చెప్పారు. ఈ పనులు కొనసాగితే మిశ్రమ మంత్రివర్గంలో ఉన్న కాంగ్రెసు-గణతంత్ర పరిషత్తులు ఎడముఖం-పెడముఖం కాక తప్పదని కూడా హెచ్చరించేశారు.

పరిషత్తు అధ్యక్షులు సూచించిన ప్రకారం మంత్రివర్గంలోని పరిషత్తు సభ్యులందరూ తమ కార్యకలాపాలను రేపటి పదవీవేళలో వివరిస్తారు. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితి విషయాలు నెలపాటు సాగిన కాంగ్రెసు-పరిషత్తు మిశ్రమ మంత్రివర్గం విధానాలను చేటి పదవీవేళలో చర్చించినట్లు తెలిసింది. కొలిమాంది మహారాజా శ్రీ ప్రతాపకేశరిదేవ్ అధ్యక్షతన సమావేశం జరిగింది.

పూర్తిగా కడిగివేయబడును!
క్వింక్
కడుగదగినది రాయల్ బ్లు
కడిగి వేయదగిన క్వింక్ బట్టలనుండి, శ్రేష్ఠమంతి, సులభంగా కడిగివేయబడును. శుభ్రత కొరకు, కడుగ దగిన క్వింక్‌ను వాడండి. శ్రద్ధతంగా నిలవుండుటకు, శ్వేత (పర్మనెంట్) క్వింక్‌కు (వ్రాయండి. క్వింక్ ఒక్కటి చేతను తుడవబడ్డ పొట్టు-X ను గలిగియున్న పేరా. 2 రెమ్మలు; 20 బొమ్మలు, సీసాలలో దొరుకును.
పారీ అండ్ కంపెనీ లిమిటెడ్ మద్రాసు-1.

లో విషయములు చేయు ఋజువు
ఓరియంట్ ఇండస్ట్రియల్ మోటార్లు
శక్తిపై యెందుకు ఆధారపడ తగునో తెలుపును.
Orient INDUSTRIAL MOTORS
ఓరియంట్ జనరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, 4 ఫ్లోర్ బీబిలేస్, కలకత్తా.
ఆంధ్రప్రదేశ్ శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి. పశ్చిమగోదావరి, కృష్ణ, గుంటూరు, నెల్లూరు, చిత్తూరు, కడప, అనంతపూరు & కర్నూలు; జిల్లాలకు సబ్‌ఏజంట్లు: మెసర్సు. శేఖర్ & రావు, కాన్వెంట్ వీధి, విజయవాడ-1. (ఏ.పి) తంతి: "KINEMA" ఫోన్: 494

బాబా సంచా వర్తకుల గమనికకు
ఈ నెల 17 వ తేదీ గురువారము జరుపబడిన సంఘము సమావేశంలో ఆమోదింపబడిన తీర్మానము ప్రకారము యీ నెల 25 వ తేదీ శుక్రవారం మొదలు రాబోవు దీపావళివరకు అమోర్ సెస్ (టపటాలు) తయారుచేయడం నిల్చునట్లు చేయబడినది. మరియు యీ సంఘ-భ్యులు యీ అమోర్ సెస్ తయారుచేసే స్థానాలలో పుంచుకొనరాదనియు పటాకోట్లలోగల తమ ఫైర్ వర్క్సు సీ రోపోలవద్ద అమ్మకూడదనియు కూడా తీర్మానింపబడినది.
అసోసియేషన్‌వద్దగల అమోర్ సెస్ స్టాకు 1959 అక్టోబరు 5 వ తేదీ వరకుమాత్రమే రాగలదని తెలుస్తున్నాము. కొబట్టి ఖాతాదారు మునుగా తనకు కావలసిన వరకువకై అసోసియేషన్‌కు ఆర్డరు యివ్వగోరడమైనది ఆలస్యము చేసిన ఆశాభంగము కొగలదు.
గ్రోస్ పెట్టెవెలరు 3/-. శివకాశి లేక పాలముంకోటవద్ద డెలివరీ యివ్వబడును.
అమ్మకం పన్ను, ఇన్సూరెన్సు, మహామాయి మామూలు ప్రకారం అదనము.
AMORCES MANUFACTURERS ASSOCIATION
Post Box No.: 94, Telephone No 122
Telegraphic Address: "AMASS
SIVAKASI. S. India

దగ్గు రాకుండా చేస్తే చాలదు
దగ్గు వచ్చే చోటునే ఉపశమింప చేయాలి
బి ఐ కాఫ్ సిరప్
మొండి దగ్గులకు కూడా మహోపకారి
బి.ఐ కాఫ్ సిరప్
బెంగాల్ ఇమ్యూనిటీ
ఆంధ్రకు డిపోహోల్డర్లు నార్త్ ఇండియా కెమికల్ & బయోలాజికల్ ఏజన్సీస్ మెయిన్ బజార్, విజయవాడ-2
మద్రాసుకు డిపోహోల్డర్లు మహేంద్ర & కో, సైనప్పనాయక్ వీధి, మద్రాసు-1

ఏరోజైనా-ఏటైమైనాసరే
నరసు
కాఫీ టైము
హాయిగా ఒక కప్పు కాఫీ అనుభవించాలంటే మీరు వడపు కాఫీ తాగాలి. ఉత్తమజాతికి చెందిన దాని స్వచ్ఛత దానికామహగుణాన్ని ప్రసాదిస్తాయి. దానికతో పాటు మిగిలిన వాటి మీద ఎన్నెన్నో తేడాలు కన్పిస్తాయి వడపు అన్నమైన కాఫీ నిజమైన తేడాలంతే.
నరసు
నరసూస్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ ప్రైవేటు లిమిటెడ్
సేలము & మద్రాసు